విలేకరులు కావలెను

భారత్ రిపోర్టర్ — RNI.APTEL/16364/2023 — తెలుగు దినపత్రిక — BHARATH REPORTER

తెలుగు రాష్ట్రాలలో వెలువడుతున్న భారత్ రిపోర్టర్ తెలుగు దినపత్రికకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ, మండలాల విలేకరులు కావలెను.తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలను రాయగలిగి ఉన్న వారికీ, వార్తలను టైపు చేయగలిగి ఉన్న వారికీ ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి:

7668886666



Postal Licenced No: HDP/010/2024-2026

# భారత్ రిపోర్టర్

తెలుగు దినపత్రిక

BHARAT REPORTER

BHARAT REPORTER — RNI.APTEL/2023/88573 — TELUGU DAILY NEWS PAPER

- సంపుటి : 03 సంచిక : 101 ఎడిటర్.. కొట్లపల్లి ఫాజియా పేజీలు : 09, వెల . రూ. 1/- గురువారం - 16- జూలై - 2026




## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ లేఖ

షాబాద్ ఘటనపై రేవంత్ రెడ్డికి పవన్ కల్యాణ్ లేఖ

పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని విజ్ఞప్తి

పోక్సో కేసు నిందితుడు ఆరుగురిని హత్య చేసిన వైనం

పోలీసుల వైఫల్యం వల్లే ఈ ఘోరం జరిగిందని పవన్ ఆరోపణ

బాధితులకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారని విమర్శ

అమరావతి: తెలంగాణ రాష్ట్రం షాబాద్‌లో చోటుచేసుకున్న ఘోర సామూహిక హత్యల ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బుధవారం ఒక లేఖ రాశారు. పోక్సో చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని,

# అది రాష్ట్ర ద్రోహం దేశ ద్రోహంతో సమానం

★మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన

★రూ. 35 వేల కోట్ల బడ్జెట్‌తో పనులు చేపడతామని వెల్లడి

★రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును మార్చి 2027 నాటికి పూర్తి చేస్తామని స్పష్టం

★గత ఐదేళ్లలో ప్రాజెక్టుల నిర్వహణ పూర్తిగా విఫలమైందని విమర్శలు

★కేఎల్ రావు జయంతి, పట్టిసీమ జలహారతి కార్యక్రమంలో కీలక హామీలు



అమరావతి: ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలో కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేయడం మిగతా 2లో

## కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి పట్టిన సీఎం చంద్రబాబు



పవిత్ర సంగమం వద్ద కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు జలహారతి

రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి

నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీరందిస్తామని స్పష్టీకరణ

పట్టిసీమ ప్రాజెక్టుపై గత విమర్శలను ప్రసంగంలో తిప్పికొట్టిన చంద్రబాబు

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని మిగతా 2లో

## ఇరాన్‌పై భీకర దాడులకు ప్రణాళిక..

●సిచ్యుయేషన్ రూమ్‌లో ట్రంప్ ఎమర్జెన్సీ మీటింగ్

●పశ్చిమాసియా మరోసారి రణరంగంగా మారబోతుందా? వైమానిక దాడులతో దద్దరిల్లనుందా? మునుపటి కంటే.. భీకరంగా దాడులు జరగబోతున్నాయా? అంటే అవుననే సమాధానం వస్తోంది.ఖమేనీ అంత్యక్రియల తర్వాత ఇరాన్ వైఖరిలో మార్పులు కనిపిస్తున్నాయి.



పశ్చిమాసియా మరోసారి రణరంగంగా మారబోతుందా? వైమానిక దాడులతో దద్దరిల్లనుందా? మునుపటి కంటే.. భీకరంగా దాడులు జరగబోతున్నాయా? అంటే అవుననే సమాధానం వస్తోంది .ఖమేనీ అంత్యక్రియల తర్వాత ఇరాన్ వైఖరిలో మార్పులు కనిపిస్తున్నాయి. మిగతా 2లో

# 90 టీఎంసీల నీటి వినియోగానికి అనుమతులు సాధిస్తాం

మహబూబ్‌నగర్‌లో అమర రాజా తయారీ యూనిట్‌ను ప్రారంభించిన రేవంత్

★పాలమూరు -- రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి తొందర్లోనే శుభవార్త: సీఎం రేవంత్ రెడ్డి

★పరిశ్రమల్లో స్థానికులకే అత్యధిక ఉద్యోగాలు ఇవ్వాలని సూచన

★పాలమూరును ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుతామని హామీ



హైదరాబాద్: పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించి త్వరలోనే శుభవార్త వింటారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. మహబూబ్‌నగర్



జిల్లా దివిటిపల్లిలో 'అమర రాజా గ్రూప్' నెలకొల్పిన తయారీ యూనిట్‌ను ప్రారంభించిన సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ ప్రాజెక్టు ద్వారా 90 టీఎంసీల నీటిని వినియోగించుకునేలా కేంద్రంతో పాటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని ఒప్పించి, అవసరమైన అనుమతులు సాధించే దిశగా అడుగులు వేస్తున్నామని ప్రకటించారు. అదేవిధంగా, డిండి ప్రాజెక్టుకు 30 టీఎంసీల నీటి కేటాయింపులపై కూడా చర్చలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. కృష్ణా బేసిన్ పరిధిలోని డిండి, మిగతా 2లో

## దేశంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలోని తొలి ఏఐ యూనివర్సిటీ



⌘దేశంలో ఏఐ విద్య, టెక్నాలజీ, ఆవిష్కరణలకు సంబంధించి కర్ణాటకను ఒక ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రంగం సిద్ధమైంది.

⌘విద్య, పరిశోధన, డిజిటల్ మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్రం 'ఏఐ-స్థానిక కర్ణాటక'ను నిర్మించే దిశగా కృషి చేస్తుందని అన్నారు.

దేశంలో ఏఐ విద్య, టెక్నాలజీ, ఆవిష్కరణలకు సంబంధించి కర్ణాటకను మిగతా 2లో

# అప్పుడు ముగ్గురు.. ఇప్పుడు అందరూ!

కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల దిగువ ప్రాంతాల్లో నివసించే ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత దృష్ట్యా బ్యారేజీల్లో నీటిని ఎత్తిపోయొద్దని, నిల్వ చేయొద్దని రిటైర్డ్ హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం అభిప్రాయపడింది.
ఎన్‌డీఎసఏ ( జాతీయ ఆనకట్టల భద్రతా ప్రాధికార సంస్థ) సూచించిన అన్ని భద్రతా చర్యలు పూర్తయ్యే వరకు నీటిని ఎత్తిపోయడం కానీ, నిల్వ చేయడం వద్దని పేర్కొంది.
ఆ సంఘం అధ్యక్షుడు జంబుల్ రెడ్డి, ఉపాధ్యక్షులు రఘుమారెడ్డి ఈ మేరకు ఓ ప్రకటన చేశారు



కాళేశ్వరంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల దిగువ ప్రాంతాల్లో నివసించే ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రత దృష్ట్యా బ్యారేజీల్లో నీటిని ఎత్తిపోయొద్దని, నిల్వ చేయొద్దని రిటైర్డ్ హైదరాబాద్ ఇంజనీర్ల సంఘం అభిప్రాయపడింది. మిగతా 2లో

## రండి.. చట్టాన్ని ఎదుర్కోండి: షేక్ హసీనా రాకపై బంగ్లాదేశ్ సర్కార్ స్పందన

●ఈ ఏడాది చివరి నాటికి బంగ్లాదేశ్ వెళతానంటున్న షేక్ హసీనా

●హసీనాకు స్వాగతమన్న ప్రధాని రెహమాన్ సలహాదారు జాహెద్

●అయితే తనపై ఉన్న కేసులను హసీనా ఎదుర్కోవాలని వ్యాఖ్య



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మళ్లీ స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారనే వార్తలపై అక్కడి ప్రస్తుత ప్రభుత్వం అత్యంత దూకుడుగా స్పందించింది. మిగతా 2లో

## ఫ్యూచర్ సిటీకి స్టెప్పింగ్ స్టోన్‌గా అమెజాన్ డేటా సెంటర్



★మెట్రో విస్తరణ, ఈవీ బస్సులు, మూసీ ప్రక్షాళనకు ప్రాధాన్యం

★భూములు ఇచ్చిన రైతులకు పరిహారం అందించాలని ఆదేశం

★2034 నాటికి తెలంగాణను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్న సీఎం

ఫ్యూచర్ సిటీలో అమెజాన్ కొత్త డేటా సెంటర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. 2047 కల్లా 3 ట్రిలియన్ ఎకాన మీకి చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. భారత జీడీపీకి 10శాతం అందించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కాలుష్యరహిత నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దుతామని చెప్పారు. నగరంలో ఉన్న పరిశ్రమలను బయటకు తరలిస్తామన్నారు. మూసీ ప్రక్షాళన, మెట్రో విస్తరణ చేపట్టామని, డీజిల్ నుంచి ఈవీలుగా బస్సులను మారుస్తామని వెల్లడిం చారు. ఈవీ వాహనాల రిజిస్ట్రేషన్‌లో జీరో ట్యాక్స్ అమలు చేస్తున్నామని అన్నారు. ఫార్చ్యూ న్ కంపెనీలకు హబ్‌గా హైదరాబాద్

మిగతా 2లో

## రూ.1.27 లక్షల కోట్లతో 'సెమీకండక్టర్ మిషన్ 2.0'కు ఆమోదం!

సెమీకండక్టర్ల స్వదేశీ ఉత్పత్తిని సాధించడమే లక్ష్యం

●దేశాన్ని గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేసింది.

● ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం (జూలై 15, 2026) జరిగిన కేంద్ర మంత్రివర్గ సమావేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0' (ISM 2.0) కింద రూ.1.27 లక్షల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేశారు.




దేశాన్ని గ్లోబల్ టెక్నాలజీ హబ్‌గా మార్చే దిశగా కేంద్ర ప్రభుత్వం మరో చారిత్రాత్మక అడుగు వేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన బుధవారం (జూలై 15, 2026) జరిగిన కేంద్ర మంత్రివర్గ మిగతా 2లో

## ప్రశాంత్ రెడ్డి నిర్బంధం.. ప్రభుత్వ ప్రజాస్వామ్య వ్యతిరేక పాలనకు నిదర్శనం

కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకొని ఆరుగురిని హత్య చేశాడు"

●నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూరులో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని పోలీసులు నిర్బంధించడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు.

●సోషల్ మీడియాతో ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తూ శాంతియుతంగా నిరాహార దీక్ష చేయాలని నిర్ణయించుకున్న ప్రశాంత్ రెడ్డిని పోలీసులు నిర్బంధించడం దారుణమన్నారు.



నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం వేల్పూరులో ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డిని పోలీసులు నిర్బంధించడాన్ని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తీవ్రంగా ఖండించారు. సోషల్ మీడియాతో ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజా సమస్యలపై మిగతా 2లో

Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ తెలుగు దినపత్రిక
BHARAT REPORTER రిపోర్టర్
జనరల్ న్యూస్
గురువారం - 16 - జూలై - 2026

# పరిపాలన అద్భుతం





ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా :( భారత్ రిపోర్టర్): జూ లై 15 ; ఉంగుటూరు , ఉండి నియోజకవర్గాలలో ఉన్నటువంటి మండలాలు పాలకోడేరు, గణపవరం లలో గల గ్రామాలు గరగపర్రు,అప్పన్నపేట, వీరేశ్వరపురం, ఆ గ్రామాల జనసేన, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఐ .బల రామకృష్ణంరాజు, అప్పన్నపేట గ్రామ కార్యదర్శి ఎ భాస్కర్కె కనక సుబ్బారావు, ఏ శ్రీను మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత ఒకవైపు అభివృద్ధి, మరోవైపు అర్హులైన ప్రతి ఒక్క కుటుంబానికి కులం, మతం, భాష , పార్టీ బేధం లేకుండా సూపర్ సిక్స్ పథకాలు అందాయని అన్నారు. ఆ పంచాయతీలో ఎంతమందికి పింఛన్లు ఇస్తున్నారో తెలిపారు . గరగుపర్రు గ్రామంలో మాత్రం డ్రైనేజీ మరియు త్రాగునీరు సమస్య ఉందని ఆ గ్రామ అధ్యక్షులు అన్నారు. మిగతా గ్రామాలలో మాత్రం



డ్రైనేజీ, సిసి రోడ్లు, వీధి దీపాలు, త్రాగునీరు బాగానే ఉన్నాయని ఆ గ్రామ పార్టీ అధ్యక్షులు పేర్కొన్నారు. అదేవిధంగా కేశవపురం విశాల వ్యవసాయ సహకార పరిమితి సంఘం కార్యదర్శి ఈ సత్యనారాయణ ఆ ఆ సొసైటీలో ఎంతమంది రైతులు సభ్యత్వం కలిగి ఉన్నారో తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్లన్నర సంవత్సరంలో రైతులకు రూపాయలు ఎన్ని కోట్లు రుణాలు ఇచ్చారో చెప్పారు. రికవరీ ఎంత అయిందో కూడా వివరించారు. స్టాఫ్ ఎంతమందో పేర్కొన్నారు. నిరుపేదలు ఇళ్ళు, కొత్త పెన్షన్లు అడుగుతున్నారని ,ఆడబిడ్డ నిధి రూపాయలు పది హేను వందలు , నిరుద్యోగ భృతి కూడా అడుగుతున్నారని సూచించారు. ఎప్పుడు జడ్పిటిసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలు నిర్వహించిన కూటమి ప్రభుత్వానికి తిరుగు లేదని ప్రజలు అంటున్నారని వాళ్ల మాటల్లో పలికారు. పి - నాలుగు, ఇంటి పన్ను, జన గణన సర్ సర్వే ఎంత శాతం పూర్తి



అయ్యిందో వెల్లడించారు. శాసనసభ్యులు ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధి కోసం ఒక కార్యకర్తల పని చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయక నిధి చెక్కులను ఎంతమందికి పంపిణీ చేశారో కూడా తెలిపారు. ప్రజలందరూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతున్నారని వాళ్లు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఆయా పంచాయతీలకు నిధులు ఎన్ని వచ్చాయో వివరించారు. అయితే గరగపర్రు గ్రామంలోని సమస్యలను ప్రభుత్వం గుర్తించి తక్షణమే పరిష్కరించాలని ప్రజలు కోరుకుంటున్నారని స్పష్టం చేశారు. ఆయా పంచాయతీలకు వచ్చినటువంటి నిధులను సిసి రోడ్లు మరియు గ్రామాల అభివృద్ధి కోసం ఉపయోగించమని అన్నారు. మే నెలలో జరిగినటువంటి మహానాడు ఒక పండుగల జరిగిందని చెప్పారు. అదేవిధంగా కొన్ని గ్రామాలలో మాత్రం కూటమి సమన్వయంగా పనిచేయడం లేదని వాళ్ళ బాధ వ్యక్తం చేశారు.

## రాయదుర్గం కోర్టు సిబ్బంది పై జిల్లా జడ్జి కి ఫిర్యాదు

రాయదుర్గం/ జూలై 15 ( భారత్ రిపోర్టర్ న్యూస్ ): స్థానిక రాయదుర్గం కోర్టు సిబ్బంది ( ప్రాసెసర్ ) హర్షవర్ధన్ పై బుధవారం జిల్లా జడ్జికి ఓ బాధితుడు ఫిర్యాదు చేశారు. ఓ ఫ్యామిలీ కేసు సమన్లు జారీ చేయకుండా అతనే స్వతహాగా దొంగ సంతకం చేశానని హర్షవర్ధన్ అంతా అయిపోయాక సదరు సమన్ల జారి మరొక నేరానికి ముడిపడిన తరువాత ఫోన్ ద్వారా బాధితుడికి చెప్పుకొచ్చాడని ఫోన్ రికార్డింగ్ చూపాడు. ఓ బాధ్యత గల ప్రభుత్వ కోర్టు ఉద్యోగి అధికార దుర్వినియోగానికి పాల్పడం, కోర్టును తప్పుదోవ పట్టించడం, చీటింగ్ లాంటి వ్యవహారాలకు పాల్పడం పై ఓ ఫ్యామిలీ కేసు బాధితుడు అతడి మనోభావాలు దెబ్బతిన్నాయని భావోద్వేగానికి గురై జిల్లా జడ్జికి ఫిర్యాదు చేశాడు. ఇందులో ఈ పని అతనే స్వయంగా చేశాడా, లేక అతనితో మరి ఎవరైనా చేయించారా అని విచారించి ఇందులో కల్పించుకున్న ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ముఖ్యంగా ఓ గొడవ కేసులో ఫ్యామిలీ కేసు సమన్లు తీసుకోవాల్సిన ప్రతివాది వారి ఓ గొడవలో దొంగ సంతకంలో గల పేరుని ఉచ్చరించి గొడవ చేయించడం జరిగింది. తీరా ఇదంతా తప్పించడానికి చేస్తున్నారా.? కోర్టు ఉద్యోగు తప్పు చేశాడు అన్నది జిల్లా జడ్జికి చేశామన్నారు. వీటిపై జిల్లా ఎస్పీకి కూడా ఫిర్యాదు చేస్తామని వారు పేర్కొన్నారు.

## మున్సిపల్ శాఖ పని తీరుపై ఎమ్మెల్యే సమీక్ష



జంగారెడ్డిగూడెం: (భారత్ రిపోర్టర్): జులై: 15: జంగారెడ్డిగూడెం మున్సిపాలిటీ లోని వివిధ శాఖల పనితీరుపై చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయం,పన్నుల వసూలు తీరు, ఇతర ఆదాయం వనరులు ప్రభుత్వానికి సమకూర్చడం, పారిశుధ్యం, ప్రజారోగ్యం, ఇంజనీరింగ్ విభాగం, పట్టణ ప్రణాళికా విభాగం, జనన,మరణాలు తదితర విభాగాల ప్రభుత్వం ప నితీరును సమీక్షించి పలు సూచనలు చేశారు. మెప్మా పట్టణ పేదరిక నిర్మూలన పథకం ద్వారా 52 గ్రూపులకు 9.50 కోట్ల రూపాయల ఆర్థిక చేయూత అందించడం జరిగిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ఆర్థిక చేయూత లక్ష్యసాధన గా ముందుకు సాగాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అధికారులకు సూచించారు.

## 16వ వార్డులో హెల్ప్ డెస్క్ పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



మక్తల్ జులై 15 భారత్ రిపోర్టర్ నియోజకవర్గ ప్రతినిధి : మక్తల్ మున్సిపాలిటీ 16వ వార్డులోని హెల్ప్ డెస్క్ ను అడిషనల్ కలెక్టర్ శీను పరిశీలించారు. ఈ సందర్భంగా వార్డు పరిధిలో జరుగుతున్న సర్ ఓటర్ జాబితా సవరణ ప్రక్రియను గురించి స్థానిక వార్డు కౌన్సిలర్ అల్కూరి పావని ని అడిగి తెలుసుకున్నారు 16వ వార్డులో దాదాపు 62 శాతం సర్ ఓటర్ జాబితా సవరణ ప్రక్రియ పూర్తయిందని, మున్సిపాలిటీలోనే అత్యధికంగా ఈ వార్డులో ప్రక్రియ జోరుగా సాగుతుందని కొనియాడారు. హెల్ప్ డేస్ లో అందుతున్న సహకారం గురించి వార్డు కౌన్సిలర్ను అభినందించారు. ఇంకా సర్ ఫార్ములా ప్రక్రియ పూర్తికాని వారు త్వరగా ఫామ్ లో నింపి సిబ్బందికి అందించడంలో సహకరించాలని కోరారు. కార్యక్రమంలో తాసిల్దార్ సతీష్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ శ్రీదేవి , తాహెర్ ,బిఎల్ఓ మంజుల ,కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అల్కూరి రవికుమార్, మార్కెట్ డైరెక్టర్ శాలం, కోఆప్షన్ సభ్యులు ఉసాముద్దీన్ ,16వ వార్డు నాయకులు రంజాన్, బాసిత్, యూసుఫ్ ,మహమ్మద్, అఫ్రోజ్ ,ఆనంపల్లి రమేష్ , రాజేష్ , సంతోష్ , రాము , ఖదీర్, నాదర్, అలీ , గులాం నబి, రషీద్ , నాసర్ తదితరులు పాల్గొన్నారు



## సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగ మహాధర్నాకు బయలుదేరిన నాయకులు



మక్తల్ జులై 15 భారత్ రిపోర్టర్ నియోజకవర్గ ప్రతినిధి : మాగనూరు మండలం నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఇందిరాపార్క్ దగ్గర జరిగే నిరుద్యోగ మహా ధర్నాకు బయలుదేరడం జరిగింది కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఎం పార్టీ మక్తల్ ఏరియా కార్యదర్శి పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ యూత్ డిక్లరేషన్ విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి నెలకు 5000 రూపాయలు అమలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది .కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి 12 సంవత్సరాలు అవుతుందన్నారు దాదాపుగా 12 కోట్ల ఉద్యోగాలు దేశవ్యాప్తంగా ఇవ్వాల్సిన అవసరం ఉన్న లక్ష ఉద్యోగాలు కూడా ఇవ్వలేదన్నారు ,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు మేము అధికారంలోకి వస్తే నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తాం జాబు క్యాలెండర్, నిరుద్యోగ భృతి ప్రతి సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నేటికీ మూడు సంవత్సరాలైనా ఉద్యోగాలు ఇవ్వని పరిస్థితి ఉంది తక్షణమే నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ నిరుద్యోగ భృతి వెంటనే అమలు చేయాలని మాట్లాడడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కే నరసింహ సాకేత్ రాజేష్ ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నయీమ్ అమ్రేష్ మారెప్ప తదితరులు పాల్గొన్నారు

## కొవ్వూరు నారాయణ స్కూల్ నందు రాజ్యాగం పట్ల ప్రజాస్వామ్యం పట్లఎన్నికల విధానం పట్ల విద్యార్థులకు అవగాహన - ప్రిన్సిపాల్ రాంబాబు






పోలవరం జూలై 15 (భారత్ రిపోర్టర్): కొవ్వూరు మూడు డాబాలలో వీధిలోని నారాయణ స్కూల్ నందు ఈరోజు విద్యార్థి ఎన్నికలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ రాంబాబు తెలియజేశారు విద్యార్థులకు రాజ్యాంగం పట్ల ప్రజాస్వామ్యం పట్ల ఎన్నికల విధానం పట్ల అవగాహన కల్పించడంలో భాగంగా ఈ ఎన్నికలు నిర్వహించినట్లు ప్రిన్సిపల్ తెలియజేశారు పిల్లలకు ప్రజాస్వామ్యం పట్ల అవగాహన కలిగితే వారు ఉత్తమ పౌరులుగా ఎదుగుతారని దేశానికి ఉపయోగపడే పౌరులుగా మారతారని ఎన్నికల విధానం గురించి వారికి అవగాహన కల్పించడం జరిగింది దీనిలో భాగంగా విద్యార్థులకు నామినేషన్, గుర్తు ఎంపిక, ప్రసార విధానం అదేవిధంగా ఎన్నికల నిర్వహణ మొదలగు అంశాలన్నీ యధావిధిగా అన్ని విభాగాల పట్ల అవగాహన కల్పించే రీతిగా నిర్వహించినట్లు ప్రిన్సిపల్ రాంబాబు తెలియజేశారు ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఎంతగానో ఆనందిస్తూ వారి యొక్క ఓటు హక్కును వినియోగించుకున్నారు అదేవిధంగా అభ్యర్థులు ప్రచార విధానం మరియు పాఠశాల క్రమశిక్షణగా నిర్వహించడంలో వారి వారి యొక్క పాత్రను గురించి మిగిలి విద్యార్థులకు ఎంతో చక్కగా వివరిస్తూ ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ వేణు, రోజా, శివకుమారి, ఏవో రాజేష్, మరియు ఉపాధ్యాయ మరియు ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారని తెలియజేశారు.

## రైతులను కించపరిచే వైఖరి మంచిది కాదు: చిట్టెం రామ్మోహన్ రెడ్డి



మక్తల్ జులై 15 భారత్ రిపోర్టర్ నియోజకవర్గ ప్రతినిధి : మక్తల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చేశారు. రైతుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ఎన్నికల హామీలుఅమలుచేయడంలోపూర్తిగావిఫలమైందనిఆరోపించారుయూరియారైతులకుఅందుబాటులోలేకపోవడంతో పాటుయూరియా యాప్ కూడాసరిగాపనిచేయడంలేదన్నారు.సాగునీటికోసంరైతులుఎదురుచూస్తున్నాప్రభుత్వంస్పందించడంలేదని,రెండురాష్ట్రాల్లోఒకేపార్టీప్రభుత్వం ఉన్నప్పటికీసమన్వయంలేకపోవడంవల్లనీటివిడుదలజరగడంలేదనివివర్శించారు.నియోజకవర్గంలోతరచూవిద్యుత్,కోతలుకొనసాగుతున్నాయనిఆవేదనవ్యక్తంచేశారు.మక్తల్--కొడంగల్--నారాయణపేట ఎత్తిపోతలపథకంలోభూములుకోల్పోయినరైతులకుసరైనపరిహారంచెల్లించడం లేదని ఆరోపించారు.పైపులైన్ పనులునాణ్యత లేకుండాజరుగుతున్నాయని,దీంతోపైపులుపగిలిరైతులకుమరింతనష్టం జరుగుతోందన్నారు.ఇసుక,మొరం,మట్టిఅక్రమరవాణాతోభారీటిప్పర్లు రహదారులనుధ్వంసంచేస్తున్నాయని,అభివృద్ధికి తమ మద్దతు ఉన్నప్పటికీ ప్రకృతికి నష్టం కలగకుండాప్రభుత్వంచర్యలు తీసుకోవాలనిసూచించారు.ప్రభుత్వంకోట్లరూపాయలఅభివృద్ధిపనులు చేపడుతున్నామనిచెబుతున్నప్పటికీ, వాస్తవంగా శంకుస్థాపనలకే పరిమితమైందని,ఒకేపనికిపలుమార్లుశంకుస్థాపనలు చేస్తున్నారని విమర్శించారు.ఈ ఏడాది వర్షాభావ పరిస్థితులపై ముందుగానే రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కల్పించి ఉంటే పంటల ఎంపికలో జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉండేదని అన్నారు. సగం సీజన్ పూర్తయిన తర్వాత వరి సాగు చేయొద్దని చెప్పడం రైతులకు ఉపయోగంకాదనిపేర్కొన్నారు.అధికార పార్టీ నాయకులు రౌడీయిజం, గుండాయిజానికి పాల్పడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, రైతులను కించపరిచే విధంగా వ్యవహరించడం సరికాదని చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు.

## ఎంపీ కుటుంబానికి నారా లోకేష్ పరామర్శ



ఏలూరు, :(భారత్ రిపోర్టర్):జూలై 15: ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కుటుంబాన్ని టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి నారా లోకేష్ పరామర్శించారు. ఎంపీ పుట్టా మహేష్ కుమార్ నానమ్మ, మైదుకూరు ఎమ్మెల్యే ఫోటో సుధాకర్ యాదవ్ తల్లి శ్రీమతి పుట్టా పోలమ్మ గత శుక్రవారం మృతి చెందిన విషయం తెలిసిందే. కడప జిల్లా మైలవరం మండలం చిన్న కొమ్మర్ల సమీపంలో దాల్మియా సిమెంట్ రెండో ప్లాంట్ కు బుధవారం శంకుస్థాపన చేసిన అనంతరం మంత్రి నారా లోకేష్ ప్రొద్దుటూరు వచ్చి ప్రత్యేకంగా సుధాకర్ యాదవ్ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా పొద్దుటూరులోని సుధాకర్ యాదవ్ నివాసానికి వెళ్ళిన మంత్రి నారా లోకేష్ శ్రీమతి పోలమ్మ చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులు అర్పించారు. అనంతరం సుధాకర్ యాదవ్ ను, ఏలూరు ఎంపీగా ఉన్న పుట్టా మహేష్ కుమార్ ను పరామర్శించి పోలమ్మ మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ సమయంలో ధైర్యంగా ఉండాలని ఎంపీ కి చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు రెడ్డప్పనివాసులు రెడ్డి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, మంత్రి సవిత, పొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజులు రెడ్డి, ఎమ్మెల్సీ బీటెక్ రవి, జమ్మలమడుగు టీడీపీ ఇన్చార్జీ భూపేష్ రెడ్డి లు పాల్గొన్నారు.

## చిన్నమారు ఇరిగేషన్ లిఫ్ట్ ట్రాన్స్‌ఫార్మర్‌లో కాపర్ వైర్ల చోరీ



చిన్నంబావి, భారత్ న్యూస్: చిన్నంబావి మండలం పెద్దమారూర్ గ్రామ సమీపంలో జరిగిన ట్రాన్స్‌ఫార్మర్ చోరీ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిన్నమారూర్ లిఫ్ట్ ఇరిగేషన్‌కు చెందిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌లో గుర్తుతెలియని దుండగులు కాపర్ వైర్లను చోరీ చేయడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్‌లోని ఆయిల్‌ను బయటకు వదిలేశారు. దీంతో సుమారు రూ.14 లక్షల నష్టం జరిగినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు.ఈ ఘటనతో సుమారు 8 వేల ఎకరాల ఆయకట్టుకు సాగునీటి సరఫరాపై ప్రభావం పడనుంది. సమాచారం



అందుకున్న ఇరిగేషన్ అధికారులు సంఘటన స్థలాన్ని పరిశీలించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదే ప్రాంతంలో ఇది మూడోసారి చోరీ జరగడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థల పరిశీలనలో వర్క్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్ రెడ్డి, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జాషువా, ఇరిగేషన్ శాఖ అధికారి కవిత లైన్‌మెన్ ఈశ్వరయ్య, నరేష్, లిఫ్ట్ సిబ్బంది సాయి, రాము, తిరుపతి, లష్కర్లు వెంకటేశ్వర్లు, శ్యాంసుందర్ రెడ్డి, బాలయ్య, ఆంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్ల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (యస్ఐఆర్) కార్యక్రమంపై సమీక్ష సమావేశం





శేరిలింగంపల్లి నియోజకవర్గం భారత్ రిపోర్టర్ జూలై 15 : శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని శేరిలింగంపల్లి ఉమ్మడి డివిజన్లలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ యస్ ఐ ఆర్ కార్యక్రమంపై శేరిలింగంపల్లి సీనియర్ బీఆర్ఎస్ నాయకులు మరబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో బూత్ లెవల్ ఏజెంట్లు (బి ఎల్ ఏ) లు ముఖ్య నాయకులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కూకట్‌పల్లి ఎమ్మెల్యే మరియు శేరిలింగంపల్లి ఇంచార్జ్ మాధవరం కృష్ణా రావు ముఖ్య అతిథులుగా పాల్గొని, , యస్ ఐ ఆర్ ప్రక్రియను అత్యంత బాధ్యతతో నిర్వహించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో సక్రమంగా నమోదయ్యేలా ప్రతి బి ఎల్ ఏ అప్రమత్తంగా పనిచేయాలని, ప్రజాస్వామ్య పరిరక్షణలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్నారు. ఒక్క అర్హులైన ఓటరు పేరు కూడా జాబితా నుంచి మినహాయించబడకుండా క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులు అప్రమత్తంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయిబాబా, మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, నవతా రెడ్డి, విజయ్ రెడ్డి, నరేందర్ యాదవ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ లక్ష రూపాయల చెక్కు అందజేసిన..

### - ఏపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



పోలవరం, జూలై 15 (భారత్ రిపోర్టర్): ఏపి ట్రైకార్ చైర్మన్, నియోజకవర్గ ఇన్-ఛార్జ్ బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలవరం మండలం పోలవరం గ్రామానికి చెందిన గడుసుల ఆదిలక్ష్మి వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 1,00,000/- ముఖ్యమంత్రి సహాయ నిధి (ఎల్ ఓ సి) మంజూరు చేయించడం జరిగింది.?విజయవాడలోని స్వరా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మెరుగైన వైద్యం పొందేందుకు ఈ ఎల్‌ఓసి పత్రాన్ని లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. పేద ప్రజల ఆరోగ్య భద్రతకు, కష్టాల్లో ఉన్న కుటుంబాలను ఆదుకోవడానికి ఎల్లప్పుడూ ముందుండే మన నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి మరియు ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులుకి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు మంగిన వెంకటరమణ, సొసైటీ అధ్యక్షులు పాదం ప్రసాద్, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల ఆరోగ్యం సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- ఎమ్మెల్యే కాగిత**

పెడన భారత్ రిపోర్టర్ జులై 15 : పెడననియోజకవర్గంలోని అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలకు మరింత నాణ్యమైన మరియు పరిశుభ్రమైన పోషకాహారం అందించే లక్ష్యంతో మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ( ఐసిడిఎస్ ) ఆధ్వర్యంలో బంటుమిల్లి గ్రామంలో ఇండక్షన్ స్టవ్లు, వంట పాత్రలను లబ్ధిదారులకు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదగా బుధవారం పంపిణీ చేశారు. బంటుమిల్లిలోనే స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో అంగన్వాడి వర్కర్లకు వంట పాత్రలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు అంగన్వాడీ కేంద్రాలు బలమైన పునాదులని అన్నారు. పరిశుభ్రమైన వాతావరణంలో పోషకాహారం అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను ప్రభుత్వం దశలవారీగా కల్పిస్తోంది అంగన్వాడీ వర్కర్లకు తెలియజేశారు . పెడన నియోజకవర్గ పరిధిలోని 288 అంగన్వాడీ కేంద్రాలకు ఇండక్షన్ స్టవ్లు మరియు వంట పాత్రలను అందజేస్తున్నామని ఆయన తెలిపారు . ఈ సదుపాయాల ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో వంట ప్రక్రియ మరింత సులభతరంగా, పరిశుభ్రంగా నిర్వహించడానికి అవకాశం కలుగుతుందని హర్షం వ్యక్తం చేశారు.మన చిన్నారుల ఆరోగ్యం, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసానిచ్చారు . అంగన్వాడీ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రతి లబ్ధిదారునికి మెరుగైన సేవలు అందేలా నిరంతరం కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కూనపురెడ్డి వీరబాబు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, అంగన్వాడి వర్కర్స్,ఆయాలు, కూటమి ప్రభుత్వం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వైద్యులు రోగులతో స్నేహపూర్వకంగా మెలగాలి

**- ఎమ్మెల్యే కాగిత**



పెడన భారత్ రిపోర్టర్ జూలై 15 : వైద్యులు రోగులతో స్నేహపూర్వకంగా మెలగాలని, ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పెడన నియోజకవర్గ శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ వైద్యులకు, ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సభ్యులకు సూచించారు. బుధవారం పెడన నియోజకవర్గం లోనే కృత్తివెన్ను మండలం చినపాండ్రాక గ్రామంలో నే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశంలో పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ హాస్పిటల్ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించి వైద్యులు రోగులతో స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. రోగుల అభిప్రాయాలు అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే మా



దృష్టికి తీసుకురావాలని వెంటనే పై అధికారులతో మాట్లాడి మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, హాస్పిటల్ కమిటీ సభ్యులు, వైద్యులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

## సీఎంను కలవకుండా 98 జీవో నిర్వాసితుల ముందస్తు అరెస్టు

**'ఛలో కొత్తకోట'కు బయలుదేరిన వారిని అడ్డుకున్న పోలీసులు**



చిన్నంబావి, భారత్ న్యూస్ : కొత్తకోటకు ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా తమ సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఛలో కొత్తకోట' కార్యక్రమానికి బయలుదేరుతున్న 98 జీవో శ్రీశైలం నిర్వాసితులను పోలీసులు బుధవారం తెల్లవారుజామున ముందస్తుగా అరెస్టు చేశారు. బెక్కెం, చెల్లపాడు, పెద్దమారూర్, కొప్పునూరు గ్రామాలకు చెందిన పలువురు నిర్వాసితులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా నిర్వాసితుల నాయకులు మాట్లాడుతూ.. నాలుగు దశాబ్దాలుగా ఉద్యోగాల కోసం పోరాడుతున్న తమకు న్యాయం చేయకుండా, ముఖ్యమంత్రిని కలిసే అవకాశాన్ని కూడా ప్రభుత్వం దూరం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమ అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాలను అణచివేయలేరని స్పష్టం చేశారు. సీఎం, మంత్రి ఇచ్చిన ఉద్యోగ హామీలను వెంటనే అమలు చేసి నిర్వాసిత కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు పరిధిలోని ఇక్రిశాట్ సంస్థలో పని చేస్తున్న 170 మంది అవుట్‌సోర్సింగ్ కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం చేపట్టిన ధర్నాకు మద్దతుగా పట్టుభద్రుల ఎమ్మెల్సీ సి అంజిరెడ్డి



సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి (భారత్ రిపోర్టర్) 2026 జులై 15 బుధవారం సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం పనిచేస్తున్న 170 మంది అవుట్ సోరింగ్స్ కార్మికులు తమ న్యాయమైన హక్కుల కోసం చేపట్టిన ధర్నాకు సంబంధించి. కరీంనగర్ పట్టుభద్రుల ఎమ్మెల్సీ సి, అంజిరెడ్డి వారికి వివరించడానికి కొంతమంది ఇక్రిషెడ్ కార్మికులు వారి నివాసం వద్దకు వచ్చి వారి న్యాయమైన కోరికలు వినిపించుకున్నారు. ఈ సందర్భంగా నేను స్వయంగా రేపు ఉదయం 11 గంటలకు వచ్చి మీ యజమానంతో మాట్లాడుతానని హామి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి వారు అదే విధంగా



కార్మికులు తదితరులు పాల్గొన్నారు. సంబంధించి కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ డాక్టర్ సి అంజి రెడ్డి గారికి వివరించడానికి కొంతమంది ఇక్రిసెట్ కార్మికులు వారి నివాసం వద్దకు వచ్చి వారి న్యాయమైన కోరికలు విన్నపించుకున్నారు ఈ సందర్భంగా నేను స్వయంగా రేపు ఉదయం 11 గంటలకు మీ ఇక్రి సైట్ కు వచ్చి మీ యాజమాన్యంతో మాట్లాడుతానని హామీ ఇవ్వడం జరిగింది........ ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గోదావరి అంజి రెడ్డి గారు మరియు కార్మికులు తదితరులు పాల్గొన్నారు

## గుంజేపల్లిలో కుక్కల దాడితో వ్యక్తి మృతి.....



నార్పల: జూలై 15 ( భారత్ న్యూస్): నార్పల మండలం గుంజేపల్లి గ్రామంలో కుక్కల దాడిలో ఒక వ్యక్తి మృతి చెందాడు. స్థానికంగా జరిగిన విషాదకర ఘటనతో గ్రామస్థులు భయభ్రాంతులకు గురయ్యారు. గ్రామానికి చెందిన దళిత కుళ్లాయప్ప కుమారుడు పెదన్న(56) బుధవారం ఉదయం అయిదున్నర గంటలకు బహిర్భూమికి వెళ్లాడు. చీకట్లో పొదలో ఉన్న పెదన్నను కుక్కలు వింత ఏదో వింత జంతువుగా భావించి పెదన్న పై దాదాపు 20 కుక్కలు వరకు దాడి చేశాయని గ్రామస్థులు తెలిపారు. అకస్మాత్తుగా కుక్కల గుంపు అతనిపై దాడి చేసింది. తీవ్రంగా గాయపడిన ఆయనను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించారు. అయితే, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. మృతుడు అవి వాహితుడు ఆధ్యాత్మిక మనస్తత్వంతో ఏకాకిగా జీవిస్తున్నారు. మద్య, మాంసాలకు దూరంగా ఉంటూ శివ మాల ధరించేవాడన్నారు. ఈ ఘటనతో స్థానిక ప్రాంతంలో భయాందోళనలు నెలకొన్నాయి. వీధి కుక్కల బెడదపై అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గ్రామంలో కుక్కల బెడద ఎక్కువగా ఉందని గతంలో చిన్న పిల్లలను గాయపరి చాయని వాటి నుండి ప్రజలకు రక్షణ కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గ్రామస్తులు అన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక విఆర్ఓ వెంకటేశ్వర రావు, ఆర్ఐ అఫ్జల్, గ్రామాన్ని సందర్శించి సంఘటనకు సంబంధించి వివరాలు తెలుసుకున్నారు. విషయం వెంటనే స్పందించి వైఎస్సార్ సిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రభుదాస్, ఉపాధ్యక్షులు జిమాను సూర్యనారాయణ,మండల కార్యదర్శి సాకే ఆంజనేయులు (అంజి),ఎంపిటిసి సభ్యులు కాటమయ్య, డీలర్ నారాయణ స్వామి గ్రామంలో పర్యటించి పెదన్న మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు...


# ప్రజా పాలనలో వినతిపత్రం ఇవ్వడానికి కూడా వీలు లేదా....

**పోలీసులతో అరెస్టు చేయిస్తే బెదిరేది లేదు...**

**నిరసనతో గాంధీ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన బీఆర్ఎస్ నాయకులు**



భారత్ రిపోర్టర్ : దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోట కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తున్న సందర్భంగా ఇదనల్ ఫ్యాక్టరీ పక్కన నిర్మిస్తున్న ఇంటిగ్రెటెడ్ పాఠశాల స్థలం ను మార్చాలని శాంతియుతంగా వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తున్న చిన్న చింతకుంట బిఆర్ఎస్ మండల పార్టీ శాఖ ను అక్రమంగా అరెస్ట్ చేసి దేవరకద్ర పోలీస్ స్టేషన్ తరలించి 10 గంటల పాటు నిర్బంధించారని టీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. బుధవారం కొత్తకోటకు వెళ్తున్న



బీఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో ఉంచారు. సాయంత్రం వ్యక్తిగత కూచికత్తుపై బీఆర్ఎస్ నాయకులను విడుదల చేశారు. ఈ సందర్భంగా దేవరకద్ర చిన్నచింతకుంట మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు జట్టి నరసింహారెడ్డి, కోట రాము మాట్లాడుతూ ప్రజా పాలన లో కనీసం వినతిపత్రం ఇవ్వడానికి కూడ అవకాశం ఇవ్వడం లేదని తెలిపారు. పోలీసులతో అక్రమంగా అరెస్టులు చేయిస్తే బెదిరే ప్రసక్తి లేదని వారు హెచ్చరించారు. ఇతనల్ ఫ్యాక్టరీ సమీపంలో నిర్మించే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను తరలించేవరకు పోరాటం చేస్తామని వారు తెలిపారు. అనంతరం దేవరకద్ర మండల కేంద్రం లోని అహింస వాది అయిన మహాత్మా గాంధీ గారి విగ్రహానికి వినతిపత్రం అందచేసి నిరసన తెలపారు. ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మీరు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఎలాంటి ఇబ్బందులు ఉన్న మీరు వినతిపత్రాలు ఇవ్వొచ్చు అన్నారు కదా మరి మేము ఇప్పుడు శాంతియుతంగా వినతిపత్రం ఇవ్వడానికి వస్తుంటే అధికారం అడ్డం పెట్టుకొని మమ్మల్ని ఎందుకు పోలీస్ లతో అరెస్ట్ చేపించారని విమర్శించారు. ఒకవేళ మేము వినతి పత్రం ఇస్తే నీ బండారం బయట పడుతుందని బయపడి మమ్మల్ని అరెస్టు చేపించావ్ అనే సంగతి దేవరకద్ర నియోజకవర్గం మొత్తం చూస్తుందని వారు తెలిపారు. గతంలో మీరు వాకిటి శ్రీహరి , పర్ణిక రెడ్డి ఇదే ఇదానాల్ ఫ్యాక్టరీ నీ మేము గెలిస్తే ఇక్కడ నుంచి తీసేస్తాం అని ఊరు ఊరు తిరిగి చెప్పారు కదా. మరి ఇప్పుడు ఎందుకు ఆ కంపెనీ నీ మూసి వెయ్యడం లేదు... హామీ ఇచ్చి మరిచిపోయారా, ఇది సరిపోదు అన్నట్టు ఆ కంపెనీ కి అనుమతులు బిఆర్ఎస్ పార్టీ ఇచ్చింది అని ప్రజల ను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. ఆ కంపెనీ నుంచి వచ్చే దుర్వసన కు చాలా గ్రామాల వాళ్ళు ఇబ్బందులు పడుతున్నారు... అది సరిపోదు అన్నట్టు ఇంటిగ్రెటెడ్ పాఠశాల ను అక్కడే నిర్మిస్తూ 2500 మంది పిల్లల ఆరోగ్యాలతో ఆటలు ఆడుతాం అంటే ఇక్కడ చూస్తూ ఊరుకోం పని హెచ్చరించారు. నీకు చేతనైతే అక్కడ కంపెనీ అన్న తీసేయ్... లేదా పాఠశాల స్థలం అన్న మార్చు అని అన్నారు... లేని యెడల ఈ విషయం లో బిఆర్ఎస్ పార్టీ పోరాడుతూనే ఉంటుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో చిన్న చింతకుంట, దేవరకద్ర మండలాల బిఆర్ఎస్ మండల సమన్వయ కమిటీ సభ్యులు మాజీ చిన్న చింతకుంట గ్రామ సర్పంచ్ మోహన్ గౌడ్, లాల్ కోట వేణుగోపాల్,పల్లమర్రి గ్రామ మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, బండ్రవల్లి గ్రామ మాజీ సర్పంచ్ సతీష్,మండల నాయకులు సంతోష్ రెడ్డి, గూడూరు గ్రామ ఉప సర్పంచ్ కురుమూర్తి, రియాజ్, అశోక్, గుల్లకుంట నరసింహ, శ్రీకాంత్ యాదవ్ దేవరకద్ర పట్టణ అధ్యక్షులు బాలరాజు, బిఆర్ఎస్ నాయకులు సత్యం, ఆంజనేయులు, రాము తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో ఒత్తి కె గురుకుల పాఠశాలలో బ్యాక్లాగ్ సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష



సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి (భారత రిపోర్టర్): జహీరాబాద్‌లోని హోతి-(కే) టీజీఆర్ఈఎస్ ( టి జి ఆర్ ఈ ఎస్) ఽ జూనియర్ కళాశాలలో 6వ, 7వ మరియు 8వ తరగతులకు సంబంధించి మిగిలి ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీ సీట్లను భర్తీ చేసేందుకు ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు ఈ నెల 16వ తేది లోగ దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ సురేఖ ఒక ప్రకటనలో తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. పరీక్షా వివరాలు ఇలా ఉన్నాయి, పరీక్ష తేదీన 17-07-2026 శుక్రవారం పరీక్షా కేంద్రం టీజీఆర్ఈఎస్ జూనియర్ కళాశాల, హోతి-కే, జహీరాబాద్. రిపోర్టింగ్ సమయం: ఉదయం 09:00 గంటలకు. పరీక్షా సమయం: ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు. తరగతుల వారీగా ఖాళీ సీట్ల వివరాలు ఇలా ఉన్నాయి. 6వ తరగతి (మొత్తం - 22 సీట్లు): ఓసి -3, ఎస్సీ-4, ఎస్టి-2, బిసి - ఏ-2, బిసి- బి-2, బిసి - డి --3, ఈ డబ్ల్యూ ఎస్ -6. 7వ తరగతి (మొత్తం - 06 సీట్లు): ఓసి -1, బిసి- డి -1, బిసి - ఈ-1, ఈ డబ్ల్యూ ఎస్ -3. 8వ తరగతి (మొత్తం - 04 సీట్లు): ఓసి -2, ఎస్సీ -2.

**విద్యార్థులకు ముఖ్య గమనిక:**

ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు తప్పనిసరిగా తమ అసలు (ఒరిజినల్ ) ఆధార్ కార్డు మరియు ఒక పాస్‌పోర్ట్ సైజు ఫోటోను వెంట తీసుకురావలసిందిగా సూచించడమైనది.

# ముఖ్యమంత్రిని కలిసిన...

**మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి...**



దేవరకద్ర జులై 15 ( భారత్ రిపోర్టర్ ): దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోటలో బుధవారం జరిగిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవానికి వచ్చిన వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దేవరకద్ర మున్సిపల్ వైస్ చైర్మన్ యుగంధర్ రెడ్డి కౌన్సిలర్ బీరప్ప కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మున్సిపల్ నాయకులను సీఎంకు పరిచయం చేశారు.



## జహీరాబాద్ నియోజకవర్గంలో తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ వారి ఆధ్వర్యంలో పంపిణీ



సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి (భారత్ రిపోర్టర్) 2026 జులై 15 బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో టీ వై జె ఎఫ్ ఐ డి కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ యూత్ జర్నలిస్ట్ ఫెడరేషన్ టీ వై జె ఎఫ్ యూనియన్ ఆధ్వర్యంలో జహీరాబాద్ నియోజకవర్గ జర్నలిస్టులకు ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జహీరాబాద్ నియోజకవర్గ అధ్యక్షుడు జానారెడ్డి ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇమ్రాన్ ఆధ్వర్యంలో టీ వై జె ఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జితేందర్ రావు తనుగుల ఆదేశాల మేరకు నిర్వహించిన. ఈ కార్యక్రమానికి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహబూబ్ ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టులకు ఐడీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమమే టీ వై జె ఎఫ్ ప్రధాన లక్ష్యమని రాష్ట్రవ్యాప్తంగా. జర్నలిస్టులను సంఘటితం చేస్తూ వారి హక్కుల పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మున్సిపల్ చైర్మన్ యూనుస్, మున్సిపల్ కమిషనర్ ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రామన్న, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ రాజేశ్వర్, టీ వై జె ఎఫ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కామగల్ల నరేష్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంతోష్ కుమార్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ అబుబకర్, సంగారెడ్డి జిల్లా టీ వై జె ఎఫ్ జిల్లా సభ్యురాలు సంగీత, ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ప్రవీణ్ కుమార్, అందోల్ నియోజకవర్గ అధ్యక్షుడు రాజు, జహీరాబాద్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వీరేశం, సభ్యులు మహమ్మద్ సర్దార్ అలీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




## యూరియా అధిక ధరలకు విక్రయించకుండా చూడాలి...



దేవరకద్ర జులై 15 ( భారత్ రిపోర్టర్ ): యూరియాను అధిక ధరలకు విక్రయించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మండల బిజెపి అధ్యక్షులు కృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్, వెంకటేష్ లు బుధవారం మండల వ్యవసాయ అధికారి రాజేంద్ర అగర్వాల్ ప్రైవేట్ డీలర్లతో కలిసి చర్చించారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే యూరియాను విక్రయించాలని కోరారు. అలాగే యూరియా కొరత ఏర్పడకుండా రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు సూచించారు.

## సర్ కార్యక్రమానికి రాజకీయ పార్టీలు సహకరించాలి...



దేవరకద్ర జులై 15 ( భారత్ రిపోర్టర్ ): సర్ కార్యక్రమానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని తాసిల్దార్ హర్షద్ కోరారు. బుధవారం దేవరకద్ర తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన ఆల్ పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో 77 శాతం సార్ కార్యక్రమం పూర్తి అయిందని. దీనికి సంబంధించి డిజిటలైజేషన్ చేయడం జరిగిందని తెలిపారు. మిగతా 23 శాతం కూడా పూర్తి చేయడానికి నాయకులు సహకారం అందించాలని కోరారు. ఇప్పటికీ ఎన్ని మరేషన్ ఫారాలు ఇవ్వనివారు ఉంటే పార్టీల పరంగా ఏర్పాటుచేసిన బిఎల్ఎలు గుర్తించి ఇప్పించాలని కోరారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు జెట్టి నరసింహారెడ్డి, కృష్ణంరాజు, నారాయణరెడ్డి, బాలరాజు, సత్యం సాగర్, గోపాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం కోయిరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి సువర్ణ మల్లన్న పటేల్ అందజేశారు



సంగారెడ్డి జిల్లా : ప్రతినిధి (భారత్ రిపోర్టర్) 2026 జులై 15 బుధవారం సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం లో కోహీర్ మండల్లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి వారి నాయకత్వంలో అమలవుతున్న ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్ ) ద్వారా మంజూరైన ఆర్థిక సహాయ చెక్కును దిగ్వాల్ పట్టి కొత్తూరు గ్రామానికి చెందిన లబ్ధిదారురాలు. జైనా బీ వారి తరఫున, ఆమె భర్త శ్రీ మహ్మద్ షేక్ గారికి కోహీర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి. సువర్ణ మల్లన్న పటేల్ గారు అందజేశారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేస్తున్న. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తామని టి. సువర్ణ మల్లన్న పటేల్ గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతల్‌గట్ గ్రామ సర్పంచ్ శ్రీ విద్యాసాగర్ గారు, ఉప సర్పంచ్ శ్రీ ఎం.డి. ఖలీల్, ఇక్బాల్, జులాని గారు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ఆటో బోల్తా...

**పలువురికి గాయాలు...**



దేవరకద్ర జులై 15 ( భారత్ రిపోర్టర్ ) దేవరకద్ర మండలం చౌదర్పల్లి సమీపంలోని 167వ జాతీయ రహదారిపై బుధవారం అదుపుతప్పి ఆటో బోల్తా పడిన సంఘటనలో పలువురు గాయపడ్డారు. అప్పాయిపల్లి రామాను చెందిన ఓ కుటుంబం ఆటోలో కురుమూర్తి దేవస్థానానికి వెళ్లి తిరిగి తమ గ్రామానికి వస్తుండగా చౌదర్పల్లి సమీపంలో అదుపుతప్పి ఆటో బోల్తా కొట్టింది. క్షత గాత్రులు శివకుమార్,రాములమ్మ తో ఆటో మరి కొందరిని దేవరకద్ర 108 సిబ్బంది ఈఎంటి అనిల్ కుమార్ పైలెట్ షకీలా మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు.



Postal Licenced No: HDP/010/2024-2026
భారత్ రిపోర్టర్ తెలుగు దినపత్రిక BHARAT REPORTER
గురువారం - 16 - జూలై - 2026

# గండీడ్ పీఎసీఎస్ నూతన పాలకవర్గం బాధ్యతల స్వీకారం, ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): గండీడ్ మండల కేంద్రంలోని పీఎసీఎస్ కార్యాలయంలో నూతన పీఎసీఎస్ చైర్మన్‌గా కమతం శ్రీనివాస్ రెడ్డి ,వైస్ చైర్మన్‌గా విష్ణువర్ధన్ రెడ్డి , పీఎసీఎస్ కమిటీ సభ్యుల పదవి బాధ్యతల స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చైర్మన్, వైస్ చైర్మన్, కమిటీ సభ్యులను ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అభినందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు అంకితభావంతో సేవలందించాలని ఆకాంక్షించారు. అతిపెద్ద సహకార సంఘాల్లో గండీడ్ పీఎసీఎస్ ఒకటని,దీనిని మరింత అభివృద్ధి చేసే అవకాశాలు ఎంతో ఉన్నాయని తెలిపారు.గండీడ్‌లో నూతన పీఎసీఎస్ భవన నిర్మాణాన్ని త్వరలోనే చేపడతామని,అందరి సహకారంతో సొసైటీని నియోజకవర్గానికే ఆదర్శ సహకార సంఘంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. రైతు సోదరులకు అన్ని విధాలుగా అండగా నిలవాలని నూతన పాలకవర్గాని కి సూచించారు. రైతుల సంక్షేమం సొసైటీ అభివృద్ధికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు తాను ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. కమతం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. రైతుల అభ్యున్నతి లక్ష్యంగా కృషి చేస్తారని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు జితేందర్ రెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

# లక్ష్మీదేవి పల్లి లో ఎస్ ఐ ఆర్ సమీక్ష సమావేశం

**- మండల కాంగ్రెస్ అధ్యక్షులు వెంకట్ రాములు**

**ఎస్ ఐ ఆర్ సమీక్ష సమావేశంలో బి ఎల్ ఒలతో వివరాలు అడిగి తెలుసుకుని తగు సలహాలు సూచనలు చేసిన మండల పార్టీ అధ్యక్షుడు వెంకట రాములు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు పుల్లారెడ్డి**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): మండల పరిధిలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎస్ ఐ ఆర్ ప్రక్రియలో బి ఎల్ ఓ, బి ఎల్ ఎ ల తో కలిసి సమీక్షా సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెంకట్ రాములు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్మీదేవి పల్లి గ్రామంలో 90% ఎస్ఐఆర్ పూర్తి కావడం జరిగిందని బి ఎల్ ఓ లు తెలిపారు అన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధమ ని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజపుల్లారెడ్డి, పరిగి కోఆప్షన్ సభ్యులు ఆంజనేయులు, లక్ష్మీదేవి పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ఉమాదేవి. తదితరులు పాల్గొన్నారు.

# సైడ్ డ్రైనేజ్ పనులలో నాణ్యత తగ్గితే సయించేది లేదు!

# మున్సిపల్ చైర్పర్సన్ కుడుముల రజిత వెంకటేష్

**పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ , పిఎసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి,పిఎసిఎస్ వైస్ చైర్మన్ రాజు పుల్లారెడ్డి తో కలిసి మున్సిపల్ కేంద్రంలో జరుగుతున్న సైడ్ డ్రైనేజీ పనులను పరిశీలించారు**



వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): అభివృద్ధి అంటే కాంగ్రెస్ ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అంటే అభివృద్ధి అని మరీ మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ , పిఎసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి అన్నారు. పరిగి కేంద్రంలో జరుగుతున్న సైడ్ డ్రైనేజ్ పనులను పరిశీలించారు ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్ పిఎసిఎస్ చైర్మన్ సిద్ధాంతి పార్థసారథి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో పరిగి మున్సిపల్ పరిధి లో సర్వతో ముఖాభి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పరిగి మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో అభివృద్ధి పేర్కొన్నారు. గతంలో ఎప్పుడు జరగని అభివృద్ధి పరిగి మున్సిపల్ పరిధిలో ఇప్పుడు జరుగుతుందని అందుకు



ఉదాహరణ ఇప్పుడు జరుగుతున్న సైడ్ డ్రైనేజీలలో జరుగుతున్న పనులు స్వయంగా ప్రజలు గమనిస్తున్నారని పేర్కొన్నారు. జిల్లాలోని పరిగి మున్సిపాలిటీ ఆదర్శ మున్సిపాలిటీగా అభివృద్ధి పనులు చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఎప్పటికప్పుడు స్థానిక శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పరిగి మున్సిపల్ పరిధిలో పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పనులలో నాణ్యత తగ్గే ప్రసక్తే లేదని చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు ప్రజలకు ఎక్కడ ఇబ్బందులు జరగకుండా అభివృద్ధి పనులు చేయడం జరుగుతున్నదని పేర్కొన్నారు. అంచలంచలుగా పరిగి మున్సిపల్ లో అభివృద్ధి పనులు ప్రారంభం అయినాయని అయిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. అభివృద్ధి విషయంలో ప్రజల సలహాలు సూచనలు స్థానిక నాయకుల సలహాలు సూచనలు తీసుకొని అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగడం జరుగుతుందని ఎన్నికల సమయంలోనే పార్టీల గురించి మాట్లాడాలని అభివృద్ధి పనులు చేసేటప్పుడు పనుల గురించి ఎప్పుడు మాట్లాడకూడదని మా శాసనసభ్యులు డి రామ్మోహన్ రెడ్డి ప్రతి నాయకుడికి కార్యకర్తకు తెలిపారని మేము మా పరిగి శాసనసభ్యులు టి రామ్మోహన్ రెడ్డి అడుగుజాడల్లోనే పనిచేస్తున్నామని పేర్కొన్నారు.

# ఆయిల్ ఫార్మ్ముల పై రైతులకు అవగాహన

**- జిల్లా కలెక్టర్ దీపక్ తివారి**




వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): ఆయిల్ పామ్ రైతులకు అవగాహన కల్పించాలి -- ఎల్ నినో ప్రభావంపై అప్రమత్తంగా ఉండాలి: ఎల్ నినో ప్రభావం వల్ల ఏర్పడే వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. బుధవారము వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులతో సమావేశము హాలు నందు ఏర్పాటు చేసిన సమావేశం లో జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతులకు పంట నిర్వహణ, ఆధునిక సాగు పద్ధతులు, వాతావరణ మార్పుల ప్రభావంపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్ నినో ప్రభావంతో ఉష్ణోగ్రతలు పెరగడం, వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున రైతులు ముందస్తు



జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి పాడిత చర్యలు చేపట్టాలని, 2 % యూరియా పిచికారి చేయాలనీ, గ్రామీణ ప్రాంతాలలో పత్తి కంది విత్తనాలను అందుబాటులో ఉంచాలని, పంటల పరిస్తితిని పర్యవేక్షించ డానికి క్రమం తప్పకుండ క్షేత్ర పర్యటనలు నిర్వహించాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ తోటల్లో నీటి యాజమాన్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని, డ్రిప్ ఇరిగేషన్‌ను సమర్థవంతంగా వినియోగించేలా రైతులకు సూచనలు అందించాలని, మల్చింగ్ ద్వారా నేలలో తేమను సంరక్షించాలని, శాస్త్రీయ పద్ధతుల్లో ఎరువుల వినియోగం, తెగుళ్లు--పురుగుల నివారణ చర్యలపై రైతులకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. రైతులకు అవసరమైన సాంకేతిక సలహాలు ఎప్పటికప్పుడు అందించాలని, గ్రామస్థాయిలో అవగాహన సదస్సులు, క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించాలని, పంటలో ఎలాంటి నష్టం జరగకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారి కవిత , ఉద్యానవన శాఖ అధికారి మహమ్మద్ సత్తార్,ఇరుగేషన్ అధికారి అశోక్ , సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# వికారాబాద్ జిల్లాలోని పోలీసులతో సమీక్షా సమావేశం: ఎస్పీ స్నేహమేహర

వికారాబాద్ జిల్లా పరిగి : వికారాబాద్ జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, నేడు జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీసు అధికారులతో సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలో యూ.ఐ. (యు ఐ), లాంగ్ పెండింగ్, అరెస్ట్ పెండింగ్, పోక్సో, ఎఫ్ఎస్ఎల్ (ఎఫ్ ఎస్ ఎల్) పెండింగ్ నివేదికలు, గ్రేవ్ యూ.ఐ. కేసులు, ఎన్ఫోర్స్‌మెంట్ చర్యలు, రోడ్డు ప్రమాదాలు, మిస్సింగ్ కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, సీసీటీఎన్ఎస్ ), ఈ-సాక్ష్య , సీసీటీవీ ఏర్పాటు, స్టేషన్ రికార్డుల నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రతి పోలీస్ స్టేషన్‌లోని పెండింగ్ కేసుల పురోగతిని పరిశీలించిన ఎస్పీ , దర్యాప్తు అధికారులు ఆలస్యం లేకుండా నాణ్యమైన విచారణ పూర్తి చేయాలని ఆదేశించారు. ఫోరెన్సిక్ నివేదికలు, సీసీటీవీ ఫుటేజ్, డిజిటల్ సాక్ష్యాలు, సాంకేతిక విశ్లేషణ వంటి ఆధునిక దర్యాప్తు పద్ధతులను వినియోగించి బలమైన సాక్ష్యాధారాలతో కేసులను కోర్టులో ప్రవేశపెట్టాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై నేరాలు, పోక్సో, అత్యాచార, హత్య కేసులకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, అరెస్ట్ పెండింగ్ కేసుల్లో నిందితులను







త్వరగా అరెస్ట్ చేసి, లాంగ్ పెండింగ్ కేసులను ప్రత్యేక కార్యాచరణతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు. మూఢనమ్మకాల పేరుతో జరిగే బాణామతి, చేతబడి వంటి చట్టవిరుద్ధ చర్యలపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే బ్యాంకులు, ఏటీఎంలు, బంగారం దుకాణాలు, రద్దీ ప్రాంతాల్లో నిఘా పెంచి ఆస్తి సంబంధిత నేరాలను అరికట్టాలని సూచించారు. పొలాల చుట్టూ అక్రమంగా విద్యుత్ తీగలు ఏర్పాటు చేసి కరెంట్ ప్రవహింపజేయడం వల్ల మానవ ప్రాణాలు, వన్యప్రాణులకు ప్రమాదం ఏర్పడుతున్న నేపథ్యంలో అలాంటి ఘటనలపై ప్రత్యేక దృష్టి సారించి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా, గంజాయి, మాదకద్రవ్యాలు, అక్రమ ఇసుక రవాణా, గేమింగ్/జూదం, డ్రంక్ అండ్ డ్రైవ్, ఓవర్‌లోడ్ వాహనాలపై నిరంతర ఎన్ఫోర్స్‌మెంట్ కొనసాగించాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో అప్‌డేట్లు, కేసు డాక్యుమెంటేషన్‌ను సకాలంలో పూర్తి చేసి, స్టేషన్‌లను ప్రజలకు అనుకూలంగా నిర్వహించాలని సూచించారు. "వికారాబాద్ రక్షణ నేత్రం" ద్వారా జిల్లాలో సీసీటీవీ కెమెరాల ఏర్పాటును మరింత విస్తరించాలని, "వికారాబాద్ సురక్ష మిత్ర" కార్యక్రమం ద్వారా డ్రగ్స్ నిర్మూలన, సైబర్ నేరాల నివారణ, మహిళా-శిశు భద్రత, రోడ్డు భద్రతపై గ్రామాలు, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. సమీక్షా సమావేశంలో భాగంగా ఎన్ డి పి ఎస్ హత్య, పోక్సో, అత్యాచార, రోడ్డు ప్రమాదాలు, ఎస్సీ/ఎస్టీ చట్టం కింద నమోదయ్యే కేసుల దర్యాప్తు, సాక్ష్యాల సేకరణ, కేసు డాక్యుమెంటేషన్, కోర్టు విచారణ విధానాలపై పోలీసు అధికారులకు పిపిటి ల ద్వారా ప్రత్యేక శిక్షణ కూడా నిర్వహించారు. ఈ సమావేశంలో డీఎస్పీలు శ్రీనివాస్ (డీటీసీ), జనయ్య (డీసీఆర్‌బీ), అంజయ్య (వికారాబాద్), ఎన్. యాదయ్య (తాండూరు), శ్రీనివాస్ (పరిగి), జిల్లాలోని సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌హెచ్ఓలు, టాస్క్ ఫోర్స్, స్పెషల్ బ్రాంచ్, డీసీఆర్‌బీ, వివిధ విభాగాల అధికారులు, దర్యాప్తు అధికారులు పాల్గొన్నారు.

# నూతన ఐమాక్స్ లైట్లను ప్రారంభం

**- పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి**





వికారాబాద్ జిల్లా పరిగి (మహి న్యూస్): గండీడ్ మండల కేంద్రంలో మహబూబ్‌నగర్ డెవలప్‌మెంట్ అథారిటీ నిధులతో రూ.6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన రెండు నూతన ఐమాక్స్ లైట్లను పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ (ఎస్ ఐ ఆర్) డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, గండీడ్ మండలంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రాత్రి వేళల్లో ప్రజలకు మెరుగైన వెలుతురు అందించి,భద్రతతో పాటు మండల కేంద్రం మరింత ఆకర్షణీయంగా కనిపించేలా ఈ ఐమాక్స్ లైట్లు ఉపయోగపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అధ్యాపన్ ఎడు టేక్ బృందానికి అభినందనలు తెలిపిన పేరూరు బాలకృష్ణ



హైదరాబాద్, మహి న్యూస్ జూలై 15 (మహి న్యూస్): విద్యార్థులకు అత్యాధునిక సాంకేతికతను చేరువ చేస్తూ వారిని పురోగతి బాటలో నడిపిస్తున్న అధ్యాపన్ ఎడు టేక్ బృందాన్ని నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కౌన్సిల్ జాతీయ అధికార ప్రతినిధి పేరూరు బాలకృష్ణ అభినందించారు. హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఉన్న అధ్యాపన్ ఎడు టేక్ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, సంస్థ ప్రతినిధులు సాయి చేరన్ మరియు నిరంజన్ రెడ్డిలను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పేరూరు బాలకృష్ణ మాట్లాడుతూ, విద్యా రంగంలో సాంకేతికత వినియోగం రోజురోజుకూ పెరుగుతోందని, ఆ మార్పులకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దడంలో అధ్యాపన్ ఎడు టేక్ వంటి సంస్థలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు.భవిష్యత్తులో కూడా విద్యా రంగంలో సాంకేతికతను మరింత విస్తృతంగా వినియోగించి వినూత్న కార్యక్రమాలతో ముందుకు సాగాలని సంస్థ ప్రతినిధులను ఆకాంక్షించారు. అలాగే, విద్యా వ్యవస్థలో చోటుచేసుకుంటున్న నూతన మార్పులు, అవకాశాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు తమ విద్యా కార్యక్రమాలు, సాంకేతిక ఆధారిత శిక్షణ విధానాల గురించి వివరించగా, వాటిని పేరూరు బాలకృష్ణ అభినందించారు.

# సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్,వనపర్తి జిల్లాల్లో పర్యటన

మహబూబ్ నగర్ జిల్లా, జూలై 15, రిపోర్టర్.: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ మరియు వనపర్తి జిల్లాల్లో పర్యటిస్తున్నారు. ఈ పర్యటన లో భాగంగా, ఆయన ఉదయం హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో అమెజాన్ డేటా సెంటర్ శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గొ న్నారు.ఈ కార్యక్రమం తెలంగా ణ రాష్ట్రానికి ఎంతో ప్రాధాన్యం కలిగిఉంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అమెజాన్ సంస్థతో కలిసి 60 వేల కోట్ల రూపాయల పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ పెట్టుబడులు పన్నెండేళ్ల వ్యవధి లో అమెజాన్ సంస్థ విస్తరణకు ఉపయోగపడనున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు,ఎమ్మెల్యేలు, ఎమ్మె ల్సీలు మరియు ప్రజాప్రతినిధు లు పాల్గొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మహబూబ్‌నగర్ లోని దివిటిపల్లిలో అమరరాజ సంస్థ ఆధ్వర్యంలో నిర్మించిన సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ ఫెసిలిటీ యూనిట్‌ను ప్రారంభించారు. ఈ యూనిట్ ప్రారంభోత్సవం ద్వారా స్థానిక యువతకు ఉద్యోగ అవ కాశాలు కల్పించబడనున్నాయి. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి దోహదం అవుతుందని ఆశిస్తున్నారు. మహబూబ్‌నగర్ జిల్లాలో జరిగి న ఈ కార్యక్రమం తరువాత, ముఖ్యమంత్రి వనపర్తి జిల్లా కొత్తకోటకు చేరుకోనున్నారు. అక్కడ ఆయన ప్రభుత్వ బాలిక ల ఉన్నత పాఠశాల భవనాన్ని ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో 1500 మంది విద్యార్థులతో ముఖాముఖి సమావేశం నిర్వహించను న్నారు. విద్యార్థుల అభివృద్ధి మరియు వారి భవిష్యత్తు కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్య లను ముఖ్యమంత్రి వివరించ నున్నారు. విద్యా రంగంలో ప్రభుత్వం చేస్తున్న ఈ కృషి, యువతకు మంచి అవకాశా లను అందించడంలో కీలక మైనది.ఈ పర్యటన ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్రంలో అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రయత్నిస్తున్నారు. ఆయన పర్యటనలు ప్రజలతో నేరుగా సంబంధం పెట్టుకొని, వారి సమస్యలను తెలుసుకోవడానికి, పరిష్కారాలు సూచించడానికి ఉపయోగపడుతున్నాయి. ఈ విధంగా, ప్రభుత్వానికి ప్రజల మద్దతు పొందడం, వారి అభి ప్రాయాలను తెలుసుకోవ డం ముఖ్యమైనది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ మరియు వనపర్తి జిల్లాల్లో జరు గుతున్న ఈ పర్యటనలను ప్రత్య క్షంగా చూడవచ్చు.ఈ కార్యక్ర మాలు రాష్ట్ర అభివృద్ధికి, యువ తకు మంచి అవకాశాలను కల్పించడానికి దోహదం చేస్తా యని ఆశిస్తున్నాం.

# ఈ నెల 20 తేదీ లోగా ఎనిమరేషన్ ఫామ్స్ ఇవ్వకపోతే "ఓటు" హక్కు కోల్పోతారు...

**చివరి తేదీ ఈ నెల 24 అయినా ..**

**చివరి నిమిషంలో,సర్వర్ బిజీ తో ఇబ్బందులు రావచ్చు..**

**ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉంది.**

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, దేవరకద్ర ఎన్నికల అధికారి మధుసూదన్ నాయక్**



దేవరకద్ర జులై 15 ( భారత్ రిపోర్టర్ ): ఈనెల 20 తేదీ లోపల ఎనిమరేషన్ ఫామ్స్ ఇవ్వకపోతే తమ విలువైన ఓటు హక్కును కోల్పోతారని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ హెచ్చరించారు. చివరి తేదీ ఈ నెల 24 ఉన్నా, చివరి క్షణంలో సర్వర్ బిజీ తో ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని ఆయన తెలిపారు. అందువల్ల ప్రజలు తప్పకుండా తమ ఎనిమరేషన్ ఫామ్స్ ను ఈ నెల 20 తేదీ లోపల అందజేయాలని ఆయన కోరారు. బుధవారం ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ మున్సిపాలిటీ పరిధిలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవరకద్ర నియోజకవర్గంలో ఇప్పటివరకు ఎనిమరేషన్ ఫాన్స్ ఇవ్వడం కలెక్ట్ చేయడం,70 శాతం పూర్తయిందని ,ఇంకా 30 శాతం పూర్తి చేయడానికి పంచాయతీ సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, డిఎల్ఓ లు, ఆశ వర్కర్లు , నిరంతరం పనిచేస్తున్నారని, ఆయన తెలిపారు. ఇప్పటివరకు ఫామ్స్ ఇవ్వనివారు ఈ నెల 20 తేదీ లోపల తప్పకుండా ఇవ్వాలని ఆయన కోరారు. నిర్లక్ష్యం చేస్తే తమ విలువైన ఓటు హక్కును కోల్పోతారని ఆయన హెచ్చరించారు.

# టి.కొత్తపల్లిలో మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభంకు ఘన నివాళులు

**చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి**

**కొవ్వొత్తులు వెలిగించి సంతాపం తెలిపిన కాపు నాయకులు**


**కాపు సమాజ అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడిన వక్తలు**

**ముద్రగడ ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ**



ఐ.పోలవరం, మహి న్యూస్,జూలై 16: ముమ్మిడివరం నియోజకవర్గ పరిధిలోని ఐ.పోలవరం మండలం టీ.కొత్తపల్లి గ్రామంలో మాజీ మంత్రి, కాపు నాయకుడు ముద్రగడ పద్మనాభంకు గ్రామ కాపు నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కొవ్వొత్తులు వెలిగించి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు కాపు నాయకులు మాట్లాడుతూ ముద్రగడ పద్మనాభం ప్రజా జీవితంలో తనదైన ముద్ర వేసుకున్న నాయకుడని పేర్కొన్నారు. ముఖ్యంగా కాపు సమాజ అభ్యున్నతి, హక్కులు, సంక్షేమం కోసం ఆయన చేసిన కృషిని స్మరించుకున్నారు. కాపు సమాజ సమస్యల పరిష్కారం కోసం ఆయన ప్రదర్శించిన పోరాట పటిమ, ఉద్యమ స్ఫూర్తి తమకు ఎప్పటికీ ఆదర్శప్రాయమని అన్నారు. సమాజ ప్రయోజనాల కోసం రాజీలేని ధోరణితో ముందుకు సాగిన ఆయన సేవలను మరువలేమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, సామాజిక న్యాయం కోసం తన గళాన్ని వినిపించిన నాయకుడిగా ముద్రగడ పద్మనాభం ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని నాయకులు కొనియాడారు. కాపు సమాజాన్ని ఐక్యంగా ఉంచేందుకు, సమాజంలో చైతన్యం పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయంగా నిలిచిపోతుందని తెలిపారు. ఆయన చూపిన ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ముద్రగడ పద్మనాభం ఆశయాలు, ఆయన చూపిన మార్గం తమకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్న నాయకులు, ఆయన ఆశయ సాధనకు కట్టుబడి పనిచేస్తామని తెలిపారు. సమాజంలో ఐక్యతను పెంపొందిస్తూ, విద్య, ఉపాధి, సామాజిక అభివృద్ధి రంగాల్లో వెనుకబడిన వారికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు. సమాజ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ముద్రగడ పద్మనాభం ఆశయాలను కొనసాగిస్తూ కాపు సమాజ అభివృద్ధి, సంక్షేమం కోసం ఐక్యంగా కృషి చేస్తామని నాయకులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉద్దిశ బుజ్జి, వల్లభశెట్టి గోవింద్ బాబు, అరవ సత్తిబాబు, కోర్లపాటి సత్తిబాబు, ఉద్దిశ నాగబాబు, ఉలుసు సురేష్, భావన వాసు, వాడగన సత్తిబాబు, ఉట్టూరి రాంబాబు, వడగన సత్తిబాబు, వడగన బుజ్జి, వడగన రాంబాబు, ఉద్దిశ బాబ్జి తదితర కాపు నాయకులు పాల్గొని ముద్రగడ పద్మనాభంకు ఘనంగా నివాళులర్పించారు.

# మెరైన్ రోబో తయారుచేసిన ఐఐటీ పరిశోధకులు.. ఉపయోగాలివే..



సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో రోబో టెక్నాలజీకి ఆదరణ ఎక్కువవుతోంది. దాదాపు అన్నింట ఈ టెక్నాలజీని వాడుతున్నారు. మనుషులు వెళ్లలేని చోటుకు, ఒకవేళ కొన్ని పరిస్థితుల వల్ల వెళ్లినా అధిక ప్రమాదం పొంచి ఉండే ప్రదేశాల్లో ప్రత్యేక రోబోలను వినియోగిస్తున్నారు. సముద్ర గర్భంలో నిఘా పెట్టడం అంటే మాటలుకాదు. ఎన్నో సవాళ్లు ఎదుర్కొవాల్సి ఉంటుంది. కొన్ని మనిషి ప్రాణాలకే ప్రమాదం జరగొచ్చు. అలాంటి సందర్భాల్లో నీటి లోపల నిఘా కోసం ఐఐటీ మండి, ఐఐటీ పాలక్కడ్‌కు చెందిన పరిశోధకులు అధునాతన మెరైన్ రోబోను అభివృద్ధి చేశారు. సముద్ర జలాలు, ఇతర నీటి వనరుల్లో అట్టడుగుకు చేరుకొని పని చేసేలా ఈ రోబోను రూపొందించారు. ప్రస్తుతం సముద్రంలో నీటి లోపల నిఘా, అధ్యయనం కోసం పరిశోధన నౌకలను వినియోగించాల్సి వస్తుంది. ఇందుకు మనుషుల అవసరం కూడా ఎక్కువే. పైగా వీటి నిర్వహణ ఖర్చు అధికంగా ఉంటుంది. ఈ తరుణంలో తక్కువ ఖర్చుతో కచ్చితమైన నిఘా, అధ్యయనం కోసం ఈ మెరైన్ రోబో మెరుగ్గా పని చేస్తుందని ఐఐటీ మండిలోని సెంటర్ ఫర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ రోబోటిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జగదీశ్ కడియం తెలిపారు. మెరైన్ రోబోను వినియోగించడం ద్వారా సముద్ర జలాల్లో నిఘా కోసం పనిచేసే మనుషుల ప్రాణాలకు ఉన్న ముప్పును కూడా తగ్గించవచ్చని ఆయన తెలిపారు.

### ఉపయోగాలివే..

మెరైన్ రోబో ద్వారా జలవిద్యుత్ కేంద్రాల్లో నీటి లోపలి నిర్మాణాలను పరిశీలించవచ్చని, పర్యావరణ సమస్యలను వేగంగా గుర్తించే అవకాశం ఉంటుందని ఐఐటీ పాలక్కడ్ ప్రొఫెసర్ శాంతకుమార్ మోహన్ తెలిపారు. ఈ మెరైన్ రోబోకు సంబంధించిన వివరాలు ఓషియన్ ఇంజినీరింగ్, జర్నల్ ఆఫ్ ఇంటెలిజెంట్ ఆండ్ రోబోటిక్ సిస్టమ్స్ అనే జర్నళ్లలో ప్రచురితమైనట్లు తెలిసింది.

# పిండం వయసును నిర్ధారించే ఏఐ.. ఎవరు తయారు చేశారంటే..



గర్భంలోని పిండం వయసును అత్యంత కచ్చితత్వంతో లెక్కింటే ఒక కృత్రిమ మేధ (ఏఐ) పరికరాన్ని ఐఐటీ మద్రాస్ శాస్త్రవేత్తలు తయారుచేశారు. ఇది నిర్దిష్టంగా భారతీయ అవసరాలకు ఉపయోగపడుతుందని వారు తెలిపారు. ఇది మూడు నెలలు పైబడిన పిండం వయసును లెక్కించడానికి సాయపడుతుంది. పరిశోధనలో ఫరీదాబాద్‌లోని ట్రాన్స్‌లేషనల్ హెల్త్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్‌స్టిట్యూట్(టీహెచ్ఎస్‌టీఐ) పరిశోధకులు కూడా భాగస్వాములయ్యారు. పిండం వయసును కచ్చితత్వంతో నిర్ధారించడం చాలా అవసరం. దానివల్ల గర్భిణికి సరైన సంరక్షణ అందించేందుకు ఉపయోగపడుతుంది. అలాగే కాన్పు తేదీని కూడా నిర్దిష్టంగా అంచనా వేయవచ్చు. తాజా ఏఐ పరికరానికి 'గర్భిణి–జీఏ2' అని పేరు పెట్టారు. భారతీయ జనాభా డేటాను ఉపయోగించి రూపొందిన తొలి ఏఐ సాధనం ఇదే కావడం విశేషం. ప్రస్తుతం పశ్చిమ దేశాల జనాభా కోసం రూపొందించిన ఒక సూత్రం ఆధారంగా పిండం వయసును లెక్కిస్తున్నారు. మూడు నెలలు నిండాక దీన్ని వర్తింపజేస్తే.. ఫలితంలో తప్పు రావొచ్చు. భారతీయ జనాభాలో పిండం ఎదుగుదలలో ఉన్న వైరుధ్యాలే ఇందుకు కారణం. 'గర్భిణి–జీఏ2'తో ఈ ఇబ్బందిని అధిగమించొచ్చని శాస్త్రవేత్తలు వివరించారు. తద్వారా భారత్‌లో మాతా శిశు మరణాల రేటు తగ్గుతుందని చెప్పారు.

# ఆండ్రాయిడ్‌లో రానున్న అద్భుతమైన అప్‌డేట్‌లు..

టెక్ కంపెనీలు తమ కొత్త మొబైల్ ఆవిష్కరణలు, హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్‌లను మొబైల్ వరల్డ్ కాంగ్రెస్ (ఎండబ్ల్యూసీ) వేదికగా ప్రపంచానికి పరిచయం చేస్తుంటాయి. అందులో భాగంగానే గూగుల్ ఆండ్రాయిడ్ వినియోగదారుల కోసం కొత్త ఫీచర్‌లను ప్రకటించింది. వాటికి సంబంధించిన వివరాల గురించి తెలుసుకుందాం.




### గూగుల్ మెసేజ్‌లో 'జెమిని'

గూగుల్ మెసేజ్‌లను టెక్స్ట్ ద్వారా ఇతరులతో కమ్యునికేట్ చేయడానికి వినియెగిస్తుంటారు. అయితే అందులో జెమిని యాక్సెస్ చేసే అప్‌డేట్‌ను గూగుల్ అందిస్తుంది. దాంతో టెక్స్ట్ ఫార్మాట్‌లో ఏదైనా విషయాన్ని చెబితే ఫొటోలు, వీడియోల రూపంలో ఇతరులకు సందేశాలు వెళ్లే అవకాశం ఉంది. ఇది జనరేటివ్ ఏఐ ద్వారా ఎల్ఎల్ఎంలను ఉపయోగించుకుంటూ స్పందిస్తుంది.

### ఆండ్రాయిడ్ ఆటో డ్రైవింగ్ కోసం ఏఐ





ఫోన్‌లో స్మార్ట్‌ఫోన్ మిర్రరింగ్ సిస్టమ్ కారు ఆటో డ్రైవింగ్‌కు ఎంతో ఉపయోగపడుతుంది. అయితే ఆ సందర్భంలో ఏదైనా టెక్స్ట్ మెసేజ్ వస్తే కొంత ప్రయాణంలో అంతరాయం కలగొచ్చు. దాంతో కొన్నిసార్లు ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది. ఈ సమస్యను నివారించేందుకు వాట్సప్‌వంటి అధికంగా వినియోగిస్తున్న యాప్‌ల్లో ఇతరులు పంపించే మెసేజ్‌లకు తగ్గట్టు స్పందించేలా ఏఐ సహాయంతో ప్రిడిఫైన్డ్ రిప్లైలు జనరేట్ అవుతాయి.

### అంధుల కోసం కొత్త యాక్సెసిబిలిటీ ఫీచర్‌లు





కళ్లు సరిగా కనిపించని, దృష్టిలోపం ఉన్నవారు మెబైల్ ఫోన్ వినియోగించేలా గూగుల్ చర్యలు చేపట్టింది. వారికి గూగుల్ లుక్అవుట్ ద్వారా కొత్త ఫీచర్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. దాంతో ఏదైనా ప్రదేశానికి వెళితే అక్కడి ప్రదేశాలు, డైరెక్షన్లు, ఇతర వివరాలను వాయిస్ రూపంలో జనరేటివ్ ఏఐ సహాయంతో వినియోగదారులకు అందిస్తుంది.




### చేతిరాతతో గూగుల్ డాక్యుమెంట్

గూగుల్ డాక్స్‌లో చిన్న కామెంట్లను ఉపయోగించి పూర్తినోట్‌ను రాయలేము. కానీ కొత్త ఫీచర్‌తో మార్కప్‌టూల్‌ను వినియోగించి అనోటేషన్ల ద్వారా గూగుల్ డాక్యుమెంట?ను తయారుచేయవచ్చు.



### లాక్‌స్క్రీన్‌లో స్పాటిఫై

మొబైల్ లాక్‌లో ఉన్నప్పుడు యూట్యూబ్ మ్యూజిక్‌ను అపరేట్ చేసే అవకాశం ఉంటుంది. అదే లాక్‌స్క్రీన్‌లో స్పాటిఫై యాప్‌ను ఆపరేట్ చేసేలా గూగుల్ ఆండ్రాయిడ్ కొత్త ఫీచర్‌ను పరిచయం చేసింది.

# 2జీ, 3జీ, 4జీ, 5జీ.. తరాల్లో మతలబు




సాంకేతిక విప్లవంలో భారత్ మరికొద్ది రోజుల్లో కీలక ముందడుగు వేయబోతోంది. టెలికాం రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టే 5జీ టెక్నాలజీలోకి ఇప్పటికే అడుగుపెట్టింది. దీనికి సంబంధించిన ఇతర సేవలందించేలా స్పెక్ట్రమ్ వేలం ప్రక్రియ మే 20న ప్రారంభం కాబోతోంది. ఈ ప్రక్రియ పూర్తయిన కొన్ని నెలల్లోనే దేశంలో అత్యంత వేగవంతమైన టెలికాం సేవలు అందుబాటులోకి రానున్నాయని నిపుణులు చెబుతున్నారు. దీంతో సాంకేతికంగా దేశంలో మరిన్ని విప్లవాత్మక మార్పులు సంభవించబోతున్నాయి. ఈ నేపథ్యంలో అసలు 2జీ, 3జీ, 4జీ, 5జీ సాంకేతికల్లో తేడాలెందుకో ఈ కథనంలో తెలుసుకుందాం. మొదట్లో సెల్‌ఫోన్ బరువు కేజీ ఉండేది. తర్వాత కీ ప్యాడ్ ఫోన్ వచ్చింది. తర్వాత మడత పెట్టే ఫోన్లూ వచ్చాయి. ఆ తర్వాతి కాలంలో ఫోన్లు స్మార్ట్‌గా మారిపోయాయి. ఒకప్పుడు ఫోన్లు కేవలం కాల్స్ మాట్లాడడానికి మాత్రమే.. కానీ ఇప్పటి స్మార్ట్‌ఫోన్లతో దాదాపు అన్ని రకాల పనులూ చక్కబెట్టేయొచ్చు. అలాగే టెలికాం కమ్యూనికేషన్ రంగంలోనూ ఎప్పటికప్పుడు మార్పులు చోటుచేసుకుంటూ వస్తున్నాయి. అలా తొలి తరం నెట్‌వర్క్‌ను 1జీ అనే వారు. ఇక్కడ %+% అంటే జనరేషన్ అని అర్థం. ఈ నెట్‌వర్క్‌లో కేవలం ఫోన్లు మాట్లాడడానికి మాత్రమే పరిమితం. ఆ తర్వాత తరాన్ని బట్టి ఇంటర్నెట్ అందించే వేగంలో మార్పులు వచ్చాయి. ప్రస్తుతం 4జీ, 5జీ విస్తృత వినియోగంలో ఉన్నాయి.

### ఏ తరం దేనికి

1జి: 1970ల్లో జపాన్‌లో తొలి తరం మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులోకి వచ్చింది. ఈ తరంలో కేవలం ఫోన్లు చేసుకోవడానికి మాత్రమే అవకాశం ఉండేది. సౌండ్ క్వాలిటీ కూడా అంతంత మాత్రమే. 2జి: టెలికాం రంగంలో చెప్పుకోదగ్గ మార్పు ఉన్న నెట్‌వర్క్ 2జీ. 1991లో ఈ సాంకేతికత అందుబాటులోకి వచ్చింది. తొలిసారి ఎస్సెమ్మెస్, ఎంఎంఎస్ అనేవి ఇక్కడి నుంచే ప్రారంభమయ్యాయి. డేటా వేగం గరిష్ఠంగా 50 కేబీపీఎస్ మాత్రమే. 3జి: 2001లో ఈ సాంకేతికత పరిచయం అయ్యింది. మనం ఇప్పుడు వాడుతున్న చాలా సదుపాయాలు ఈ సాంకేతిక నుంచి మొదలైనవే. వేగవంతమైన మొబైల్ ఇంటర్నెట్, వీడియో కాలింగ్, వెబ్ బ్రౌజింగ్ వంటి సదుపాయాలు ఇక్కడి నుంచి ప్రారంభమయ్యాయి. 4జి: దేశంలో చాలా వరకు వాడుకలో ఉన్న నెట్‌వర్క్ ఇదే. వేగవంతమైన డేటా, వీడియో స్ట్రీమింగ్, వీడియో కాలింగ్ వంటి సదుపాయాలు ఈ నెట్ వర్క్ సొంతం. ముఖ్యంగా జియో రాకతో చాలా వరకు 2జీ, 3జీ దాదాపు కనుమరుగైనప్పటికీ.. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఇప్పటికీ ఈ నెట్‌వర్క్ వాడుతున్నారు. 5జి: ఇప్పటికే ఈ టెక్నాలజీ కొన్ని ప్రాంతాల్లో వాడుతున్నా పూర్తిస్థాయిలో ఇంకా దాన్ని వినియోగించట్లేదు. 4జీ కంటే కొన్ని రెట్ల వేగంతో ఇంటర్నెట్ పనిచేస్తుంది. 4జీలో ఒక సినిమా డౌన్‌లోడ్ కావాలంటే కొన్ని నిమిషాలు పడితే.. ఇందులో రెప్పపాటులోనే అల్ట్రా హెచ్‌డీ సినిమాలు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ సాంకేతికత అందుబాటులోకి వస్తే వీఆర్, ఏఆర్ సాంకేతికతలో వేగం పెరగనుంది. భద్రతతో కూడిన రవాణా వ్యవస్థ, రిమోట్ ప్రాంతాలకు ఆరోగ్యసేవలు, వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం, సరకు రవాణాలో డిజిటల్ సేవలు వంటి ఎన్నో అంశాల్లో 5జీ కీలకం కానుంది. రిమోట్ ఆధారిత సేవలు అందుబాటులోకి రానున్నాయి.



# ఏఐకి చెప్తే..వెబ్‌సైట్ రెడీ!

ప్రపంచంలోనే మొట్టమొదటికృత్రిమ మేధ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్'డెవిన్' ఆవిష్కరణ

రూపొందించిన అమెరికా స్టార్టప్‌కంపెనీ కాగ్నిషన్

వెబ్‌సైట్లు, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లను పూర్తిస్థాయిలో తయారు చేయగలదు

సాఫ్ట్‌వేర్ కోడ్ రాయడంతోపాటుటెస్టింగ్, డీబగ్గింగ్, డిప్లాయ్ కూడా చేయగలదు


ఇప్పటికే వివిధ బెంచ్‌మార్క్‌టెస్టులను 'డెవిన్' పాస్ అయిందని తెలిపిన కాగ్నిషన్



కృత్రిమ మేధ (ఏఐ) ప్రోగ్రామ్‌లకు చిన్న సూచన చేస్తే.. మనకు కావాల్సినట్టుగా ఫొటోలను తయారు చేసిపెడుతున్నాయి.. కావాల్సినట్టుగా వీడియోలనూ రూపొందిస్తున్నాయి.. అడిగిన డేటాను నెట్‌లో సెర్చ్ చేసిపెడుతున్నాయి.. అనుమానాలు ఉంటే తీరుస్తున్నాయి.. ఇవన్నీ ఒక ఎత్తయితే.. ఇప్పుడు ఏకంగా వెబ్‌సైట్లను, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లను కూడా పూర్తిస్థాయిలో తయారు చేసిపెట్టగల 'ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్' వచ్చేసింది.

### 'డెవిన్' పేరుతో..

టెక్నాలజీ ప్రపంచంలో ఇటీవల వచ్చిన చాట్ జీపీటీ ఏఐ ప్రోగ్రామ్ ఎంతో కలకలం రేపింది. అది విద్యార్థులకు కావాల్సిన ఆర్టికల్స్ రాసిపెట్టడం నుంచి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు అవసరమైన కోడ్‌లనూ సిద్ధం చేసి ఇవ్వడం సంచలనం సృష్టించింది. కానీ ఇప్పుడు అమెరికాకు చెందిన కాగ్నిషన్ అనే స్టార్టప్ కంపెనీ 'ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్'ను సృష్టించింది. దానికి 'డెవిన్' అని పేరు పెట్టింది. వెబ్‌సైట్లను, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్‌లను కూడా పూర్తిస్థాయిలో తయారు చేసి ఇవ్వగలదని ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఉన్న పలు ప్రముఖ సాఫ్ట్‌వేర్ కంపెనీల ఇంటర్వ్యూలను, వివిధ బెంచ్‌మార్క్ టెస్టులను ఇది విజయవంతంగా పాస్ అయిందని తెలిపింది. ఇలాంటి పూర్తిస్థాయి ఏఐ ప్రోగ్రామ్ ప్రపంచంలోనే ఇదే మొదటిది కావడం గమనార్హం.



### కోడ్ నుంచి డిప్లాయ్ దాకా..


సాధారణంగా ఒక సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్, వెబ్‌సైట్‌ను రూపొందించడంలో చాలా ప్రక్రియలు ఉంటాయి. కోడ్ రాయడం దగ్గరి నుంచి టెస్టింగ్, డీబగ్గింగ్ చేయడం, చివరికి దాన్ని డిప్లాయ్ చేయడం దాకా ఎన్నో క్లిష్టమైన పనులు చేయాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఉన్న చాట్ జీపీటీ వంటి ఏఐ ప్రోగ్రామ్‌లు.. కొంతవరకు సాఫ్ట్‌వేర్ కోడ్‌లను రాసిపెట్టగలుగుతున్నాయి కూడా. అయితే తాము అభివృద్ధి చేసిన 'డెవిన్'.. సాఫ్ట్‌వేర్ కోడ్ రాయడంతోపాటు.. టెస్టింగ్, డీబగ్గింగ్, డిప్లాయ్ కూడా చేయగలదని 'కాగ్నిషన్' కంపెనీ ప్రకటించింది. ఒక సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ చేయగల స్థాయిలో పూర్తిస్థాయిలో పనిచేసే వెబ్‌సైట్‌ను రెడీ చేసి పెడుతుందని వివరించింది. అది కూడా జస్ట్ ఒక చిన్న కమాండ్ ఇస్తే సరిపోతుందని తెలిపింది. ఎప్పటికప్పుడు కొత్త టెక్నాలజీలను నేర్చుకోగలదని వివరించింది. కేవలం కంప్యూటర్‌లో సృష్టించడం కాకుండా.. వాస్తవంగా సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్స్ ఎంత సమర్థంగా పనిచేస్తున్నాయనేది తేల్చే 'ఎస్‌డబ్ల్యూఈ–బెంచ్‌మార్క్'లో డెవిన్ మంచి పనితీరు చూపడం గమనార్హం. ఈ బెంచ్‌మార్క్‌లో.. చాట్ జీపీటీ–3.5 ప్రోగ్రామ్ 0.52%, చాట్ జీపీటీ–4 ప్రోగ్రామ్ 1.74%, క్లాడ్ 4.8% సాఫ్ట్‌వేర్ సమస్యలను పరిష్కరించగలిగితే.. డెవిన్ ఏకంగా 13.86% పరిష్కరించగలిగింది.

### తప్పులను గుర్తించి సరిదిద్దుకునేలా..

'డెవిన్' ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ ఎలా పనిచేస్తుందన్న దానిపై కాగ్నిషన్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ స్కాట్ వూ ఒక వీడియోను కూడా విడుదల చేశారు. ఈ ఏఐ ప్రోగ్రామ్‌కు కొన్నేళ్లుగా శిక్షణ ఇస్తున్నామని.. తాను చేసిన తప్పులను గుర్తించి సరిదిద్దుకునే సామర్థ్యం కూడా ఉందని ఆయన వెల్లడించారు. 'ఏఐ' ప్రోగ్రామ్‌ల రాకతో భారీగా ఉద్యోగాలు పోతాయన్న ఆందోళనలపైనా ఆయన స్పందించారు. సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లకు ఉపయుక్తంగా ఉండేందుకు 'డెవిన్'ను రూపొందించామని.. దీనినే పూర్తిస్థాయిలో 'ఏఐ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్'గా వినియోగించాలన్నది తమ ఉద్దేశం కాదని పేర్కొన్నారు. వెబ్‌సైట్లతోపాటు మనకు కావాల్సిన విధంగా వీడియో దృశ్యాలనూ 'డెవిన్' రూపొందించగలదని వెల్లడించారు.

# ఒక్కో వ్యక్తికి వందల్లో సిమ్ కార్డులు, బ్యాంక్ ఖాతాలు..!

- పెరుగుతున్న సైబర్ నేరాలు
- ఏఐ సాయంతో చెక్ పెట్టేలా పోలీసుల కసరత్తు
- ఇప్పటికే సిమ్ కార్డుల సర్వీస్ ప్రొవైడర్లు అప్రమత్తం
- టెక్నాలజీ పెరుగుతున్న కొద్దీ సైబర్ నేరాలు అధికమవుతున్నాయి.



సైబర్ నేరాల నియంత్రణకు పోలీసులు కృత్రిమ మేధను వాడుతున్నారు. దీని ద్వారా అనుమానిత సిమ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలను గుర్తించి బ్లాక్ చేయించి.. సైబర్ నేరగాళ్ల ఆగడాలను అడ్డుకోవాలనేది వారి ఆలోచన. టెలికాం, ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్లతో ఇటీవల నిర్వహించిన సమావేశంలో దీనిపై చర్చ జరిగింది. సాంకేతిక పరిజ్ఞానం అండతో నేరాలకు పాల్పడుతున్నవారికి అదే ఆయుధంతో చెక్ పెట్టనున్నారు.

### ప్రత్యేక ముఠాలు ఏర్పాటు

సైబర్ నేరాలు ఇటీవలి కాలంలో అడ్డూఅదుపు లేకుండా పెరిగిపోతున్నాయి. ఇవి సామాన్యులనే కాదు పోలీసులనూ ఇబ్బంది పెడుతున్నాయి. ఈ మోసాల బారిన పడకుండా ప్రజలను ఎన్ని రకాలుగా చైతన్యపరుస్తున్నా.. నేరగాళ్లు కొత్త కొత్త పద్ధతుల్లో దోపిడీకి పాల్పడుతూనే ఉన్నారు. ఇతర రాష్ట్రాలు, దేశాల్లో ఉండి మరీ.. ఇక్కడి వారి ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. ఫోన్ కాల్‌తో బురిడీ కొట్టించి.. ఖాతాలో ఉన్న సొత్తు అంతా ఊడ్చేస్తున్నారు. తప్పుడు చిరునామాలతో సిమ్‌కార్డులు తీసుకొని, బోగస్ ఖాతాల్లోకి డబ్బు మళ్లించి.. కొల్లగొడుతున్నారు. ఒక్కో నేరగాడు వందల సంఖ్యలో సిమ్‌కార్డులు సమకూర్చుకుంటున్నాడు. సిమ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలు సమకూర్చేందుకు ప్రత్యేకంగా ముఠాలే ఉన్నాయి. నిరక్షరాస్యులు, నిరుద్యోగులను నమ్మించి.. బ్యాంకు ఖాతా వాడుకునేందుకు అనుమతి ఇస్తే మంచి కమీషన్ ఇస్తామని ఆశపెడుతున్నారు. బాధితుల నుంచి కొల్లగొట్టిన డబ్బును ఈ ఖాతాల్లోకి, వాటిలో నుంచి వేరే ఖాతాలోకి మార్చి.. డ్రా చేసుకుంటున్నారు.

### కష్టమ్మీద ఆచూకీ కనిపెట్టినా..

నేరగాళ్ల ఆచూకీని పోలీసులు అతికష్టమ్మీద కనిపెట్టినా ఇతర రాష్ట్రాలకు వెళ్లి.. వారిని పట్టుకోవడం కష్టంగా మారింది. ఈ నేపథ్యంలో నేరగాళ్లు వాడుతున్న సిమ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలను గుర్తించి.. వాటిని రద్దు చేయించగలిగితే వారిని కట్టడి చేయచ్చని అధికారులు భావిస్తున్నారు. సిమ్‌కార్డు లేకపోతే మోసం చేసేందుకు కాల్ చేయలేరు. బ్యాంకు ఖాతా లేకపోతే మళ్లించిన డబ్బు దోచుకోలేరు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదుల ఆధారంగా నేరగాళ్ల సిమ్‌కార్డులను అధికారులు గుర్తిస్తున్నారు. ఇప్పటివరకు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు 28,610 సిమ్‌కార్డులను బ్లాక్ చేయించగలిగారు. వాటిని వాడిన ఫోన్ల ఐఎంఈఐ నంబర్‌ను గుర్తించి, వాటిని కూడా బ్లాక్ చేయిస్తున్నారు. దాదాపు 2 వేల బ్యాంకు ఖాతాలనూ రద్దు చేయించారు. తమకు వస్తున్న ఫిర్యాదుల ఆధారంగానే ఇవన్నీ చేయించారు.

### ప్రక్షాళన షురూ..

సిమ్‌కార్డులు, బ్యాంకు ఖాతాలను ముందుగానే గుర్తించేందుకు కృత్రిమ మేధను వినియోగించుకోవాలని భావిస్తున్నారు. దేశవ్యాప్తంగా ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ)కు పెద్దఎత్తున ఫిర్యాదులు వస్తుంటాయి. బాధితులకు వచ్చిన ఫోన్ కాల్స్, డబ్బు మళ్లించిన బ్యాంకు ఖాతాల వివరాలన్నీ ఇక్కడ నమోదవుతుంటాయి. ఈ సమాచారంతోపాటు బ్యాంకింగ్ డేటా ఆధారంగా అనుమానాస్పద ఖాతాలను గుర్తించాలని అధికారులు భావిస్తున్నారు. ఇందుకోసం కృత్రిమమేధ సాయం తీసుకోనున్నారు. చాలాకాలంగా పనిచేయని బ్యాంకు ఖాతాలోకి ఒకేసారి ఎక్కువ మొత్తంలో డబ్బు జమ అయినా, ఒక ఖాతాలోకి దేశవ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాల నుంచి డబ్బు జమ అవుతున్నా అటువంటి వాటిని గుర్తించి, ఆయా బ్యాంకులను అప్రమత్తం చేయనున్నారు. అలాగే సిమ్‌కార్డుల విషయంలో సర్వీస్ ప్రొవైడర్లను ఇప్పటికే అప్రమత్తం చేశారు.

# లేత మనసుకు రీల్స్ షాక్

ఆన్‌లైన్ షార్ట్స్, రీల్స్‌కు దాసోహమవుతున్న పిల్లలు
ఒకదాని వెంట మరొకటి.. గంటలకొద్దీ వీక్షణం
రకరకాల కంటెంట్లు.. భావోద్వేగ హెచ్చుతగ్గులు
నిద్ర, ఆరోగ్యం, చదువుపై తీవ్ర ప్రభావం
వెల్లడిస్తున్న అంతర్జాతీయ అధ్యయనాలు



షార్ట్స్, రీల్స్.. కంటెంట్ ఏదైనా ఆన్‌లైన్‌లో అందుబాటులోకి వస్తున్న వీడియోల వీక్షణం ప్రపంచవ్యాప్తంగా చాలా మందికి వ్యసనంలా దాపురించింది. మాట్లాడటాన్ని మినహాయిస్తే ఒకప్పుడు ఖాళీ సమయాల్లో కొద్దిసేపు వెలిగే మొబైల్ 'తెర'.. ఇప్పుడు గంటలకొద్దీ కాంతిని వెదజల్లుతోంది. ఒకదాని వెంట మరొకటిగా ప్రత్యక్షమయ్యే వీడియోలను విడిచి పెట్టకుండా చూసేస్తున్నారు. అయితే పిల్లలు సైతం ఈ వ్యసనం బారిన పడటం ఆందోళన కలిగిస్తోంది. స్మార్ట్ ఫోన్లలో అందుబాటులో ఉండే యూట్యూబ్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ తదితర యాప్‌లలో అప్‌లోడ్ అవుతున్న ఈ తక్కువ నిడివి వీడియోలు చూడటం నిత్యకృత్యంగా మారింది. డ్యాన్సులు, పాటలు, హాస్యం, నేరాలు, ప్రాంక్ (ప్రాక్టికల్ జోక్స్)..ఇలా అంశం ఏదైనా కోట్లాది షార్ట్ వీడియోలు సోషల్ మీడియాను ముంచెత్తుతున్నాయి. వంటలు చేయడం, పర్యాటక ప్రదేశాలు, ప్రపంచ దేశాలను చుట్టేయడం..వీటన్నిటినీ అప్‌లోడ్ చేసేది కొందరైతే, అవన్నీ చూస్తూ మొబైల్ స్క్రీన్ ముందు ఎంత సమయం గడుపుతున్నదీ తెలియనంతగా జనం లీనమై పోతున్నారు. వీటిల్లో చాలా వీడియోలు పిల్లలకు పనికొచ్చేవి కాదు..వారిని ఉద్దేశించి చేసినవీ కాదు. అయినప్పటికీ కోట్లాది మంది పిల్లలు వీటికి అలవాటుపడ్డారు. భారీ వరదలా ముంచెత్తే కంటెంట్ ప్రవాహం వీరి నిద్రకు అంతరాయం కలిగిస్తోంది. అనారోగ్య సమస్యలకు కారణమవుతోంది. చదువులపై ప్రభావం చూపిస్తోంది. స్మార్ట్‌ఫోన్ యూజర్లు ప్రతిరోజూ ప్రపంచవ్యాప్తంగా 40 వేల కోట్ల యూట్యూబ్ షార్ట్స్, ఇన్‌స్టాగ్రామ్ రీల్స్ వీక్షిస్తున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి.

నియంత్రణ కోల్పోయి..

సాధారణంగా 15ఉ90 సెకన్ల వ్యవధితో ఉండే ఈ చిన్న వీడియోలు మెదడు ఎప్పటికప్పుడు కొత్తదనం కోరుకునేలా రూపొందాయి. స్వైప్ చేసిన ప్రతిసారీ కొత్త వీడియో దర్శనమిస్తుంది. ఇంకేముంది.. స్క్రీన్‌తోనే తెల్లవారుతోంది.. అదే స్క్రీన్‌తో నిద్రలోకి జారుకుంటున్నారు. లక్ష మంది పాలుపంచుకున్న 71 అధ్యయనాలను విశ్లేస్తే.. పెద్ద ఎత్తున షార్ట్ వీడియోల వీక్షణంతో స్వీయ నియంత్రణ, పని, చదువుపై శ్రద్ధ తగ్గిందని తేలింది. ముఖ్యంగా నిద్రపై తీవ్ర ప్రభావం పడుతోంది.

నిద్రకు దూరం..

షార్ట్ వీడియోలు చూసే వారు సరిపడా నిద్రకు దూరమవుతున్నారు. చాలామంది పిల్లలు నిద్రకు ఉపక్రమించే ముందు మొబైల్స్‌లో విహరిస్తున్నారు. వేగవంతమైన కంటెంట్‌లో ఉండే భావోద్వేగ హెచ్చు తగ్గులు మెదడుకు ప్రశాంతత లేకుండా చేస్తాయి. నిద్రపోవడం కష్టమవుతుంది. మరో అధ్యయనం ప్రకారం అధికంగా షార్ట్ వీడియోల వీక్షణంతో కొంతమంది టీనేజర్లు పేలవమైన నిద్ర, బిడియం, ఆందోళనకు గురి అవుతున్నట్టు వెల్లడైంది.

హెచ్చరిక లేకుండానే ప్రత్యక్షం

స్వీయ నియంత్రణ విషయంలో చిన్నపిల్లల్లో తక్కువ పరిణతి ఉంటుంది. పైగా చాలావరకు సున్నిత మనసు?కలు. దీంతో త్వరితగతిన భావోద్వేగానికి గురవుతున్నారు. పిల్లలు ఎప్పుడూ చూడకూడని కంటెంట్ సైతం దర్శనమీయడం ప్రమాదానికి కారణం అవుతోంది. పిల్లల ప్రమేయం లేకుండానే వీడియోలు ఒకదాని తర్వాత ఒకటి ఆటోప్లే అవుతుంటాయి. హింసాత్మక, హానికరమైన చాలెంజ్‌లు, లైంగిక కంటెంట్ సైతం తెరపై ప్రత్యక్షమవుతుంటుంది. గంటల నిడివిగల వీడియోలు, సంప్రదాయ సోషల్ మీడియా పోస్ట్‌లకు భిన్నంగా షార్ట్ వీడియోలు ఎటువంటి హెచ్చరిక ప్రదర్శించవు. దీంతో భావోద్వేగ పరంగా సిద్ధం కావడానికి ఎలాంటి అవకాశమూ ఉండదు.

భావోద్వేగాలను ఎదుర్కోవడానికి..

కంటెంట్, సౌండ్‌లో ఆకస్మిక మార్పు, భావోద్వేగపరమైన హెచ్చుతగ్గులు అభివృద్ధి చెందుతున్న మెదడులకు ఇబ్బంది కలిగిస్తుంది. అందరు పిల్లలపై ప్రతికూల మానసిక ప్రభావం చూపనప్పటికీ.. ఆందోళన, శ్రద్ధ వహించడంలో ఇబ్బందులు, భావోద్వేగ అస్థిరత ఉన్నవారు మానసిక స్థితిలో మార్పులకు ఎక్కువగా గురవుతారు. అటెన్షన్ డెఫిసిట్ హైపర్ యాక్టివిటీ డిజార్డర్ (ఏడీహెచ్‌డీ) ఉన్నవారు ప్రధానంగా వేగవంతమైన కంటెంట్ వైపు ఆకర్షితులవుతారు. బెదిరింపులకు గురైన వారు, ఒత్తిడి, కుటుంబ అస్థిరత, పేలవమైన నిద్రతో బాధపడుతున్న పిల్లలు కష్టమైన భావోద్వేగాలను ఎదుర్కోవడానికి రాత్రి సమయంలో షార్ట్ వీడియోలను చూస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

నైపుణ్యాలు బలహీనం..

సంబంధాల నిర్మాణం, విసుగును తట్టుకోవడం, అసౌకర్య భావాలను ఎదుర్కోవడం బాల్యంలో నేర్చుకుంటారు. అలాంటిది ఎక్కువగా శీఘ్ర వినోదానికి అలవాటు పడిపోయినప్పుడు.. పిల్లలు కలలు కనడం, ఆటలు, కుటుంబంతో ముచ్చటించడం లేదా వారి సొంత ఆలోచనల్లో విహరించడం వంటి అవకాశాలను కోల్పోతారు. బడి నుంచి ఇంటికి వచి?చన తర్వాత ఖాళీ సమయంలో లేత మనసులు తమను తాము ఉల్లాసపర్చుకోవడం, అంతర్గత దృష్టిని పెంపొందించు కోవడం వంటివి చేయాలి. అది కరువైతే నైపుణ్యాలు బలహీన పడతాయని నిపుణులు చెబుతున్నారు. తల్లిదండ్రులు పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలని హెచ్చరిస్తున్నారు.

### తల్లిదండ్రులు ఏం చేయాలి..

నిద్ర, ఆఫ్‌లైన్ కార్యకలాపాలకు ప్రాధాన్యం ఇచ్చేలా చూడాలి. ఆరు బయట క్రీడలు, పఠనం, అభిరుచులను ప్రోత్సహించాలి. కంటెంట్, ఆన్‌లైన్ అనుభవాల గురించి పిల్లలతో చర్చించి అవగాహన కల్పించాలి. డిజిటల్ ప్రయోజనాలు, స్క్రీన్ వీక్షణ ప్రభావాల గురించి వివరించాలి.

# కర్మ యోగం... కర్తవ్య పాలన



భారతీయ జీవన దర్శనం ప్రకారం ఈ జగత్తంతా దైవమయం. మనం చేసే ప్రతి కర్మను ఆ పరమాత్మకు అర్పించే 'నైవేద్యం'గా భావించాలి. ఉపనిషత్తులు బోధించిన సూత్రం ప్రకారం, కర్మలను చేస్తూనే వాటి ఫలితాలకు అంటకుండా ఉండటమే జీవన ముక్తి. అహంకారాన్ని వీడి, 'నేను కర్తను కాదు, కేవలం ఒక నిమిత్త మాత్రుడను' అనే భావనతో పని చేసినప్పుడు ఆ కర్మకు పుణ్యపాపాలు అంటవు. ఆర్ష ధర్మం ప్రతిపాదించిన అదుతే జీవన వేదాంతం కర్మయోగం. లోకంలో జన్మించిన ప్రతి మానవుడు కర్మ చేయక తప్పదు. అయితే, ఆ కర్మను బంధనంగా మార్చుకోవాలా లేక మోక్ష మార్గంగా మలచుకోవాలా అన్నదే ఇక్కడి అసలైన ప్రశ్న. భగవద్గీతలో క ృష? పరమాత్మ అందించిన 'కర్మణ్యేవాధికారస్తే మా ఫలేషు కదాచన' అనే దివ్య శ్లోకం మానవాళికి ఒక శాశ్వత దిక్సూచి. పని చేయడంపైనే నీకు అధికారం ఉంది గానీ, ఫలితంపై లేదని చెప్పడం వెనుక లోతైన మనస్తత్వ శాస్త్రం దాగి ఉంది. ఫలితంపై అతిగా ఆశ పెంచుకున్నప్పుడు మనిషిలో ఆందోళన, భయం, అసహనం ప్రవేశిస్తాయి. అదేపనిని దైవ కార్యంగా భావించి చేసినప్పుడు ఆ కర్మ 'యోగం'గా మారుతుంది. ఇది కేవలం సిద్ధాంతం కాదు, నిత్య జీవితంలో అనుసరించదగిన పరమ సత్యం. కర్మయోగం అంటే పలాయనవాదం కాదు, అది సంపూర?మైన క్రియాశీలత. ఒక శిల్పి విగ్రహాన్ని చెక్కుతున్నప్పుడు కేవలం ఆ ప్రతిమ ఎంత ధరకు అమ్ముడవుతుందనే ఆలోచనతో ఉంటే, ఆ శిల్పంలో జీవం ఉట్టిపడదు. అదే శిల్పి తన నైపుణ్యాన్ని పరమాత్మకు అర్పిస్తున్నాననే భావనతో చెక్కితే, ఆ పనిలో ఒక అలౌకికానందం వెల్లివిరుస్తుంది. అలాగే ఒక వైద్యుడు కేవలం ధనం కోసమే చికిత్స చేస్తే అది వ్యాపారం అవుతుంది. అదే వైద్యుడు రోగిలో దైవాన్ని చూస్తూ, తన విజ్ఞానాన్ని ప్రాణదానానికి అంకితం చేస్తే అది పవిత్ర యజ్ఞమవుతుంది. ఫలితం భగవంతుడి నిర?యమని నమ్మి, తన శక్తినంతా చికిత్సపైనే కేంద్రీకరించినప్పుడు ఆ వైద్యుడికి మానసిక ఒత్తిడి ఉండదు. ఈ నిష్కామ బుద్ధి మనిషిని నిరంతరం ఉన్నత స్థితిలో నిలబెడుతుంది. అగ్ని తన ధర్మాన్ని తాను నిర్వర్తించినట్లు, మనిషి తన స్వధర్మాన్ని నిష్కామంగా ఆచరించాలి. ఈ మార్గంలో అత్యంత ముఖ్యమైనది 'ఫలత్యాగం'. అంటే ఫలితాన్ని వదిలేయడం కాదు, ఫలితం వల్ల కలిగే హర్ష విచారాలకు అతీతంగా ఉండటం. విజయం వస్తే పొంగిపోకుండా, అపజయం ఎదురైతే కుంగిపోకుండా ఉండే స్థితి కర్మయోగికి మాత్రమే సాధ్యం. యోగశాస్త్రం బోధించిన ఈ నిష్కామ కర్మ సిద్ధాంతం వ్యక్తిని కర్తవ్యోన్ముఖుడిని చేస్తుంది. చేసే పనిలో దైవత్వాన్ని వెతుక్కున్నప్పుడు ఒత్తిడి మాయమై శాంతి ప్రవహిస్తుంది. ప్రతి క్షణం మన కర్మను ఒక ఆరాధనగా మలుచుకుంటే, ఈ ప్రపంచమే ఒక వైకుంఠమవుతుంది. స్వార్థపు చీకటిని తొలగించి, సేవా భావం అనే జ్యోతిని వెలిగించుకుందాం. సర్వం ఈశ్వరార్పణమస్తు! నిప్పు నిప్పును కాల్చదు గానీ, దానిపై పడిన వస్తువును కాలుస్తుంది. అలాగే, అహంకారంతో చేసే కర్మలు బంధాలను స ృష్టిస్తే, నిరహంకారంతో చేసే కర్మలు మనసును నిర్మలం చేస్తాయి. సూర్యుడు ప్రతిరోజూ లోకానికి వెలుగును ఇస్తాడు, తనే వెలుగునిస్తున్నాననే అహంకారం ఆయనకు ఉండదు. అటువంటి నిస్వార్థ గుణమే మనల్ని మహోన్నతులుగా తీర్చిదిద్దుతుంది. నిత్య జీవిత సవాళ్లను సాకులు చెప్పకుండా ఎదుర్కోవడం, బాధ్యతలను భారం కాకుండా గౌరవంగా భావించడం కర్మయోగపు అంతరార్థం. ఈ జ్ఞానమే మనల్ని నిరంతరం కర్మపథంలో నడిపిస్తూ, అంతిమంగా ఆత్మానందానికి చేరువ చేస్తుంది.

# ప్రశాంత జీవన సూత్రం

సముద్ర తీరాన నిలబడినప్పుడు ఒక్కొక్కరి స్పందన ఒక్కోలా ఉంటుంది. ఒకరు అలల హోరును చూసి భయపడితే, మరొకరు పాదా లను తడిపే అలల స్పర్శతో పరవశిస్తారు, ఇంకొకరు నీటిపై తేలే రంగురాళ్లను ఏరుకుంటారు. కొందరు విలువైన రత్నాల కోసం లోతుకు వెళ్తారు. తీరాన స్థిరంగా నిలబడి, దేనితోనూ అంటుకోకుండా సముద్ర గమనాన్ని గమనించేవాడే నిజమైన 'ద్రష్ట'. మన ఆలోచనల నుండి మనం విడివడి, వాటిని కేవలం ఒక సాక్షిగా గమనించినప్పుడు, ఆ ఉద్వేగాల తీవ్రత క్రమంగా క్షణించి మనసు ప్రశాంత నిర్మల సాగరమవుతుంది. నదిలో కొట్టుకుపోయేవాడు ప్రవాహ వేగాన్ని కొలవలేడు, తీరాన నిలబడేవాడే దాని లోతును గ్రహించగలడు. జీవితంలో సంభవించే పరిణామాలు కూడా అలల వంటివేబీ అవి మనల్ని తాకవచ్చు గానీ ముంచేయకూడదు. ఈ నిరంతర జాగరూకతే మనల్ని నిలబెడుతుంది. నిశ్చలత్వమే నిత్య సత్యమని గ్రహించినప్పుడే మానవుడు పరిపూర్ణుడు కాగలడు. విశ్వజనీన ధర్మం కేవలం పూజాది క్రతువుల సముచ్చయం కాదుబీ అది అనంతమైన చైతన్య రహస్యాల నిధి. ముండకోపనిషత్తు ఉద్ఘాటించిన 'ద్వా సుపర్ణా సయుజా సఖాయా...' అనే దివ్య మంత్రం మానవ మనస్తత్వానికి ఒక అద్భుత భాష్యం. ఒకే వృక్షంపై నివసించే రెండు పక్షలలో ఒకటి భౌతిక ఫలాలను భుజిస్తూ సుఖదుఃఖాలకు లోనవుతుంటే, రెండవది కేవలం 'సాక్ష'గా వీక్షస్తూ ఆనందమయంగా ఉంటుంది. లోకంలోని ద్వంద్వాలను అనుభవించేది ఒక పక్ష అయితే, ఆ అనుభవాన్ని నిర్లిప్తతతో గమనించేది మరో పక్ష. నేటి ఉరుకుల పరుగుల జీవితంలో, ఒత్తిడి కోరల్లో చిక్కుకున్న ఆధునిక మానవుడికి ఈ సాక్షభావమే అత్యంత ఆవశ్యకమైన సంజీవని. ఆ దివ్య దృష్టిలోనే జగత్తు అసలైన పరమార్థం నిబిడీకృతమై ఉంది. ఈ నిరంతర ఎరుక కలిగిననాడు మనిషి సామాన్య జీవి నుండి దైవత్వపు అంచులకు చేరుకుంటాడు. జ్ఞానాగ్నితో అజ్ఞానాన్ని దహించి, ఆత్మజ్ఞాన సౌరభాన్ని పొందడమే ఆర్ష సంస్కృతి మనకు బోధించే పరమ రహస్యం. మానవ జన్మ ధన్యమవ్వడానికి ఇటువంటి తాత్విక చింతన ఎంతో అవసరం. భగవద్గీతలో కృష్ణ పరమాత్మ బోధించిన 'అసంగత్వమే' ఈ సాక్షభావం. తామరాకుపై నీటిబొట్టులా



సంసారంలో ఉంటూనే, దేనికీ అంటకుండా ఉండటం ఒక దివ్య కళ. 'నేను కోపంగా ఉన్నాను' అని కాకుండా, 'నా మనసులో కోపం అనే తరంగం ఉద్భవించింది' అని గమనించడం ప్రారంభించిన క్షణమే ఆ వికారం ఆవిరైపోతుంది. ఇది పలాయనవాదం కాదుబీ పరిపూర్ణమైన అవగాహనతో కూడిన ప్రశాంత స్థితి. సుఖం వచ్చినప్పుడు అది ఒక అతిథి అని, దుఃఖం సంభవించినప్పుడు అది ఒక తాత్కాలిక మేఘమని భావించాలి. వైదిక విజ్ఞానం మనకు అందించిన ఈ అమోఘమైన దృక్పథం, వ్యక్తిని సమర్థుడిగా, సమాజాన్ని సలక్షణంగా తీర్చిదిద్దుతుంది. ఎక్కడైతే ద్వేషం ఉండదో, ఎక్కడైతే మమకారపు సంకెళ్లు ఉండవో, అక్కడ నిరతిశయమైన శాంతి విరాజిల్లుతుంది. సాక్షభావంతో జీవించడం నేర్చుకుంటే, ప్రతి రోజూ ఒక ఉత్సవమే, ప్రతి క్షణం ఒక పరమపదమే.

చీకటిని నిందించడం కంటే చిన్న దీపాన్ని వెలిగించడం మేలు అన్నట్లు, కల్లోల ప్రపంచంలో మనశ్శాంతి అనే జ్యోతిని వెలిగించుకుందాం. సర్వం ఆ పరమాత్మ స్వరూపం! లోకాః సమస్తాః సుఖినో భవంతు! మేఘాలు వస్తుంటాయి, పోతుంటాయిబీ ఆకాశం మాత్రం ఎప్పుడూ నిర్మలంగానే ఉంటుంది. మన ఆత్మ ఆ ఆకాశం వంటి నిర్లిప్త స్థితి. ఇటువంటి మానసిక సంస్కారం అలవడినప్పుడు మనిషి ఏ పరిస్థితిలోనూ చెక్కుచెదరని ధైర్యంతో, ప్రశాంతతతో వ్యవహరించగలడు. అంతిమంగా, మన జీవిత నాటకంలో మనం కేవలం పాత్రధారులమే కాదు, ఆ నాటకాన్ని తిలకించే ప్రేక్షకులం కూడా అని గుర్తించడమే పరమ సత్యం. ఈ జ్ఞానమే మనల్ని బంధవిముక్తులను చేసి మోక్షమార్గాన నడిపిస్తుంది. నిష్కామ కర్మ ద్వారానే సిద్ధి కలుగుతుందని పెద్దల మాట.

# తిరగలి చూడాలి!

## ఆధ్యాత్మికథ

ఓ ఉదయం పాండిచ్చేరి పట్టణం నుంచి కారులో ఒక జంట తిరుమల కొండకు దర్శనానికి బయలుదేరింది. వారిది పాండిచ్చేరి స్వంత పట్టణమైనా, ప్రస్తుతం వారు అమెరికాలో నివసిస్తూ ఉన్నారు. దారి మధ్యలో తిరువళ్ళూరు వద్ద కారు పంక్చర్ అయ్యింది. కారును రోడ్డు పక్కన ఆపి టైరు మార్చుకోవడానికి అవస్థలు పడుతూ ఉన్నారు. అదే దారిలో తిరువళ్ళూరు నుంచి తిరుమలకు మరో జంట వెళ్తూ ఉన్నారు. ఆ తిరువళ్ళూరు జంట, పాండిచ్చేరి జంటను చూసి కారు ఆపింది. సమస్య తెలుసుకుని టైరు మార్చడంలో సహాయం చేయసాగారు. మాటల్లో రెండు జంటలూ దేవుని దర్శనానికి తిరుమలకు వెళ్తున్నట్లు తెలుసుకుని సంతోషపడ్డారు. పాండిచ్చేరి జంట కొంచెం ఒత్తిడితో ఉన్నట్లు గుర్తించింది తిరువళ్ళూరు జంట. దర్శనానికి ఇంకా చాలా సమయం ఉంది కదా, ఎందుకు ఆదుర్దా పడుతున్నారని అడిగింది."మేము దారిలో ఉన్న నారాయణవనం కళ్యాణ వేంకటేశ్వర స్వామి గుడికి వెళ్ళాలి. అక్కడ శ్రీ పద్మావతీ శ్రీనివాసుల దర్శనం చేసుకుని తిరగలి చూసి ఆపైన కొండకు రావాలి" అని సమాధానమిచ్చింది పాండిచ్చేరి జంట. "అవునా... నారాయణవనం అనేది స్వామివారికి కళ్యాణం జరిగిన ప్రదేశమని తెలుసు. కానీ తిరగలి గురించి తెలియదు. అక్కడి తిరగలి అంత విశేషమైనదా?" అని ఎదురు ప్రశ్న వేశారు. "ఎంతో విశేషమున్న తిరగలి అది. తప్పకుండా చూసి తీరాలి. గుడిలోని పద్మావతి అమ్మవారి ఆలయం పక్కన ఉంటుంది. స్వామివారి పరిణయోత్సవ వేడుకల్లో నలుగుపిండి, వడియాల పిండి, పసుపును విసరిన తిరగలి అది. వేల సంవత్సరాలైనా అది చెక్కు చెదరలేదు. మనవారు దాన్ని భద్రంగా కాపాడుకుంటూ వస్తున్నారు" అని వివరించారు. "అయ్యో... మేము ఇంత దగ్గర ఉండి కూడా ఇన్నాళ్ళూ చూడలేకపోయామే.



మీరు అమెరికానుంచి వచ్చి దాన్ని చూస్తున్నారు" అని ఆశ్చర్యపోయారు. ఇంతలో టైరును మార్చే పని పూర్తయ్యింది. అందరూ కలిసి నారాయణవనం వెళ్ళారు. ఏడుకొండలస్వామి ఎరుకలసాని వేషంలో ఆ పుర వీధుల్లోనే తిరిగినాడని తెలుసుకుని పులకరించిపోయారు. ఆకాశరాజు పుత్రిక పద్మావతిగా అవతరించిన శ్రీ మహాలక్ష్మిని శ్రీనివాసుడు వివాహమాడిన పుణ్యక్షేత్రాన్ని కనులారా చూశారు. అమ్మవారు విహారం చేసే విమాన ప్రదక్షణ మార్గంలో పసుపు కుంకుమలు పెట్టి ఉన్న తిరగలి కనిపించింది. అంత పెద్ద తిరగలిని తామెప్పుడూ చూడలేదని ఆశ్చర్యపోతూ ముక్కుమీద వేలు వేసుకున్నారు. తిరగలిని భక్తిభావంతో తాకిన ఆ నలుగురూ పరవశించిపోయారు. తిరగలిని చూస్తూ ఎంతో బలవంతులైతే కానీ దాన్ని తిప్పలేరని అనుకున్నారు. అప్పట్లో మనుషులు అంత బలంగా ఉండేవారు కాబట్టి అది సాధ్యమయిందని తిరగలికి దణ్ణం పెట్టుకుని తిరుమల ప్రయాణం కొనసాగించారు.

# డాక్టరమ్మలు తగ్గిపోతున్నారు!

ఎంబీబీఎస్‌లో పెరిగిన విద్యార్థినులు
వృత్తిలో చేరాక మానేస్తున్న వైద్యులు
అనుకూలంగా లేని పరిస్థితులే కారణం
భవిష్యత్తులో ఆరోగ్య రంగానికి దెబ్బే!
'బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్' నివేదిక

డాక్టరమ్మకే కష్టం వచ్చి పడింది! విరామం లేని డ్యూటీలు, మానసిక ఒత్తిడి, ఇంటికిఉఆసుపత్రికి మధ్య నలిగిపోయే దైనందిన పోరాటం.. ఆమెను వైద్య వృత్తిని వదిలిపెట్టేలా చేస్తున్నాయి. నిజానికి ఎంబీబీఎస్ పట్టాను సాధించటం అన్నది ఎన్నో నిద్ర లేని రాత్రుల కల! ఆ కలను నెరవేర్చుకున్నప్పటికీ, వృత్తి ధర్మాన్ని నిర్వర్తించలేని పరిస్థితులు లేడీ డాక్టర్‌లకు ఎదురవుతున్నాయి. మెడలో స్టెతస్కోప్ ధరించి, డాక్టరమ్మ చిరునవ్వుతో కనిపిస్తే చాలు.. జబ్బు సగం నయం అయినట్లే ఉంటుంది. కానీ ఇప్పుడా డాక్టరమ్మకే కష్టం వచ్చి పడింది! విరామం లేని డ్యూటీలు, మానసిక ఒత్తిడి, ఇంటికిఉఆసుపత్రికి మధ్య నలిగిపోయే దైనందిన పోరాటం.. ఆమెను వైద్య వృత్తిని వదిలిపెట్టేలా చేస్తున్నాయి. నిజానికి ఎంబీబీఎస్ పట్టాను సాధించటం అన్నది ఎన్నో నిద్ర లేని రాత్రుల కల! ఆ కలను నెరవేర్చుకున్నప్పటికీ, వృత్తి ధర్మాన్ని నిర్వర్తించలేని పరిస్థితులు లేడీ డాక్టర్‌లకు ఎదురవుతుండటం దురదృష్టకరమే కాదు, దేశ ఆరోగ్య వ్యవస్థకే నష్టం. ఇండియాలో ఎంబీబీఎస్ చదివే మహిళల సంఖ్య పెరుగుతున్నప్పటికీ.. ప్రాక్టీస్ చేసే సమయానికి మహిళా పట్టభద్రులుబీ ఉద్యోగంలో చేరి కొంత కాలం పని చేసిన తర్వాత మహిళా డాక్టర్లు వైద్య వృత్తిని వదిలిపెట్టేస్తున్నారట. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బి.సి.జి.)ఉ దస్రా అనే స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా విడుదల చేసిన తాజా నివేదిక 'అడ్వాన్సింగ్ విమెన్ ఇన్ లీడర్‌షిప్ ఇన్ హెల్త్ కేర్'లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. అనుకూలంగా లేని పరిస్థితులే అందుకు ప్రధాన కారణమని నివేదిక పేర్కొంది.


తీవ్రమైన ఒత్తిడి

పురుష డాక్టర్ల కంటే మహిళా డాక్టర్లు ఎక్కువ మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. నివేదిక ప్రకారం, సుమారు 87 శాతం మంది మహిళా డాక్టర్లు మానసిక అలసటతో విధులను నిర్వర్తిస్తున్నారు.

ఇల్లుఉఆసుపత్రి

ఆసుపత్రిలో వారానికి 60 నుండి 80 గంటల కఠినమైన పని వేళలతో పాటు ఇంట్లో పిల్లల పెంపకం, ఇతర కుటుంబ బాధ్యతలు కూడా మహిళలే చూసుకోవాల్సి వస్తోంది. ఈ రెండు రకాల బాధ్యతలను సమన్వయం చేసుకోలేక లేడీ డాక్టర్‌లు తమకు ఇష్టమైన వైద్య రంగాన్ని వదులుకోవలసి వస్తోంది.

భద్రతా సమస్యలు



మహిళా డాక్టర్లకు పని ప్రదేశంలో భద్రత అనేది పెద్ద సవాలుగా మారింది. ముఖ్యంగా చిన్న నగరాల్లో పనిచేసే వారిలో 70 శాతం కంటే ఎక్కువ మంది తాము సురక్షతంగా లేమని భావిస్తున్నట్లు తెలిపారు.

ప్రోత్సాహ లేమి

పని వేళలు అనుకూలంగా లేకపోవడం, ప్రసూతి సెలవుల తర్వాత తిరిగి చేరడానికి సరైన ప్రోత్సాహం లేకపోవడం వంటివి మహిళా వైద్యులను వెనక్కి లాగుతున్నాయి. అలాగే, వైద్య వృత్తిలో ఉన్నత పదవుల్లో మహిళలు తక్కువగా ఉండటం వల్ల మహిళా వైద్యుల సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారు.

ప్రభావం

మహిళా డాక్టర్లు వృత్తిని వదిలితే భవిష్యత్తులో గైనకాలజీ, పీడియాట్రిక్స్ వంటి విభాగాల్లో డాక్టర్ల కొరత ఏర్పడుతుంది. ఇది దేశ ఆరోగ్య వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

పరిష్కారం

పని ప్రదేశంలో మహిళా డాక్టర్ల భద్రతను పెంచటం పని వేళల్లో వెసులుబాటును కల్పించటం సమానమైన పనికి సమాన వేతనం పదోన్నతుల్లో సమానత్వం

గణాంకాలు.. ముఖ్యమైన అంశాలు

వృత్తిలో లేనివారు

పురుషుల్లో కేవలం 5ఉ10 శాతం మంది మాత్రమే ఖాళీగా ఉండగా, మహిళా పట్టభద్రుల్లో 30 శాతం మంది వైద్య వృత్తిలో కొనసాగటం లేదు.

స్పెషలైజేషన్‌లో వ్యత్యాసం

సర్జరీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్ విభాగాలలోని మొత్తం నిపుణుల్లో మహిళల వాటా 10 శాతం కంటే తక్కువే.

ప్రవేశాలలో కొరత

దేశ వ్యాప్తంగా ఇంకా 7ఉ8 లక్షల మంది వైద్య నిపుణుల అవసరం ఉన్నప్పటికీ, సుమారు 60ఉ70 వేల మంది మహిళా నిపుణులు వైద్య వృత్తిలోకి ప్రవేశించటం లేదు.

నర్సుల్లో మహిళలే అధికం

దేశంలోని ఆసుపత్రుల్లో ఉన్న నర్సుల్లో సుమారు 70ఉ85 శాతం మహిళలే. కానీ, డాక్టర్లలో సీనియర్ లీడర్‌షిప్ విభాగాల్లో మాత్రం మహిళల సంఖ్య 20 శాతానికే పరిమితమైంది.

# గ్లామర్ క్వీన్ శోభితడ ఎల్ కవర్‌పై కొత్త స్టైల్‌తో సందడి!









గ్లోబల్ బ్యూటీ శోభిత ధూళిపాళ్ల మరోసారి ఇంటర్నేషనల్ ఫ్యాషన్ వేదికపై తన ముద్ర వేసింది. ప్రతిష్టాత్మకమైన 'ఎల్' (జులాజు) మ్యాగజైన్ 'ది ఆర్ట్ ఇష్యూ' కోసం కవర్ స్టార్‌గా మారి అందరి దృష్టిని ఆకర్షించింది. తనదైన స్టైల్, గ్రేస్ మరియు అదిరిపోయే యాటిట్యూడ్‌తో శోభిత చేసిన ఈ ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కేవలం గ్లామర్ మాత్రమే కాకుండా, తన ఆలోచనలతో కూడా మెప్పిస్తున్న ఈ బ్యూటీ గురించి మరిన్ని విశేషాలు ఇప్పుడు చూద్దాం. మ్యాగజైన్ కవర్‌పై మెరుపులు: ఫ్యాషన్ ప్రపంచంలో ఎల్ మ్యాగజైన్ కవర్‌పై కనిపించడం అంటే సామాన్యమైన విషయం కాదు. శోభిత ధూళిపాళ్ల తన అద్భుతమైన పర్సనాలిటీతో ఆ అవకాశాన్ని దక్కించుకుంది. ఈ షూట్‌లో ఆమె ధరించిన అవుట్‌ఫిట్స్, ఆమె ఇచ్చిన పోజులు చాలా ఆర్టిస్టిక్‌గా ఉన్నాయి. కేవలం నటనతోనే కాకుండా, ఫ్యాషన్ సెన్స్‌తో కూడా శోభిత తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకుందని ఈ కవర్ పేజీ చూస్తే అర్థమవుతోంది. ఆమె కళ్లలో ఉన్న తీక్షణత, ధరించిన హై-స్లిట్ డ్రెస్ ఫ్యాషన్ ప్రియులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ాాశ్రీంశీ =ముం - ఆ హీరోయిన్ దృష్టిలో తమ్ముడే అత్యుత్తమ నటుడు! నటనలో తనదైన ముద్ర: శోభిత కేవలం గ్లామర్ డాల్‌గా మిగిలిపోవడానికి ఇష్టపడదు. ఆమె ఎంచుకునే పాత్రలు చాలా లోతుగా, ఆలోచింపజేసేలా ఉంటాయి. "మహిళలు విభిన్నమైన మనస్తత్వాలను కలిగి ఉన్నప్పుడే వారు చాలా ఆసక్తికరంగా కనిపిస్తారు" అని ఆమె ఈ ఇంటర్వ్యూలో తెలిపింది. అంటే కేవలం తెరపై కనిపించడం కోసమే కాకుండా, పాత్రలో లీనమై నటించడం తన నైజమని ఆమె చెప్పుకొచ్చింది. 'మేడ్ ఇన్ హెవెన్', 'గూఢచారి', 'మేజర్' వంటి చిత్రాలు ఆమె నటనలోని వైవిధ్యాన్ని ఇప్పటికే చాటిచెప్పాయి. ఈ షూట్ థీమ్ 'ఆర్ట్' కావడంతో, శోభిత తనలోని కళాత్మక కోణాన్ని ఆవిష్కరించింది. తన జీవితంలో క్యూరియాసిటీ అనేది తనను ముందుకు నడిపించే దారి అని ఆమె తెలిపింది. సినిమా అయినా, ఫ్యాషన్ అయినా అందులో కొత్తదనాన్ని వెతకడం ఆమెకు అలవాటు. ఫ్యాషన్ అనేది కేవలం బట్టలు వేసుకోవడం మాత్రమే కాదని, అది ఒక రకమైన భావ వ్యక్తీకరణ అని ఆమె నమ్ముతుంది. అందుకే ఆమె ఫోటోషూట్‌లు ఎప్పుడూ రొటీన్‌కు భిన్నంగా, చాలా స్పెషల్‌గా ఉంటాయి. సోషల్ మీడియాలో వైరల్ ఫోటోలు: శోభిత ఈ ఫోటోలను షేర్ చేసిన కొద్దిసేపటికే అభిమానుల నుంచి భారీ స్పందన లభించింది. ఇక ముఖ్యంగా అక్కినేని నాగచైతన్యతో పెళ్లి తర్వాత ఆమెకు సంబంధించిన ప్రతి అప్‌డేట్ కోసం నెటిజన్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో ఇలాంటి పవర్‌ఫుల్ ఫోటోషూట్‌తో రావడం ఆమె ఫ్యాన్స్‌కు ఫుల్ ట్రీట్ అని చెప్పాలి. కేవలం మన దేశంలోనే కాకుండా, అంతర్జాతీయ స్థాయిలో శోభిత క్రేజ్ పెరుగుతోందనడానికి ఈ ఎల్ మ్యాగజైన్ కవర్ ఒక నిదర్శనం.

# సీతమ్మ ఎగ్జిట్ తో యామీ గౌతమ్ సీన్లోకి!



బాలీవుడ్ డైరెక్టర్ ఆనంద్ ఎల్ . రాయ్ ధనుష్, కృతి సనన్ జంటగా 'తేరే ఇష్క్ మే' చిత్రాన్ని తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఇదొక రొమాంటిక్ లవ్ స్టోరీ. ఈ సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. - ఆత్రాంగిరే - తర్వాత ధనుష్ తో ఆనంద్ తెరక్కిస్తోన్న మరో చిత్రం కావడంతో? ఈరేంజ్ బజ్ క్రియేట్ అవుతోంది. - గుడ్ లక్ జెర్రీ -, -% రక్షాబంధన్ - లాంటి సినిమాల వైఫల్యం తర్వాత ఆనంద్ ఎల్ . రాయ్ నుంచి రిలీజ్ అవుతోన్న చిత్రమిది. దీంతో ఈ సినిమాతో ఎలాగైనా కంబ్యాక్ అవ్వాలని గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. అందుకు తగ్గట్టే మార్కెట్లో బజ్ నెలకొంది. కాగా ఈ సినిమా సెట్స్ ఉండగానే ఆనంద్ మరో ప్రాజెక్ట్ కూడా సెట్ చేస్తున్నారు. - నయి నవేలీ - అనే చిత్రాన్ని తెరకెక్కిస్తున్నట్లు బాలీవుడ్ మీడియాలో జోరుగా చర్చ సాగుతోంది. భారతీయ జానపద కథలతో ప్రత్యేకంగా తీర్చిదిద్దిన హారర్ కామెడీ కథగా తెలుస్తోంది. ఇందులో హీరోయిన్ గా కృతిసనన్ ఎంపికైంది. తేరే ఇష్క్ మే%-%లో కృతి పెర్ఫార్మెన్స్ చూసి మరోసారి హీరోయిన్ ఛాన్స్ తనకే ఇచ్చాడు ఆనంద్. అయితే ఇప్పుడా ప్రాజెక్ట్ నుంచి కృతిసనన్ అనూహ్యంగా తప్పుకుంది. ఆమె ఎందుకు ఎగ్జిట్ అయిందన్నది తెలియదు గానీ ..మరో ఆలోచన లేకుండా రాయ్ అదే పాత్రకు యామీ గౌతమ్ ని ఎంపిక చేసారు. కృతి కంటే ఇప్పుడా పాత్రకు యామీ పర్ఫెక్ట్ గా సూటవుతుందని చిత్ర వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీంతో కృతిసనన్- ఆనంద్ ఎల్ రాయ్ మధ్య క్రియేటివ్ డిఫరెన్సెస్ ఏవైనా తలెత్తాయా? అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మరి అసలు కారణం ఏంటి? అన్నది తెలియాలి. ఈ ఏడాది చివరి నుంచి రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని రాయ్ టీమ్ ప్లాన్ చేస్తోంది. ఇంతలోనే కృతి సనన్ తప్పుకోవడం..ఆమె స్థానంలోకి యామీ గౌతమ్ రావడం అంతా వేగంగా జరిగిపోయాయి. ప్రస్తుతం యామీ సక్సెస్ పరంగా మంచి స్వింగ్ లో ఉంది. %-%ఆర్టికల్ 370%-, -%ఓఎమ్ జీ 2%-% లాంటి శక్తివంతమైన కథలతో ప్రేక్షకుల్ని అలరిం చింది. త్వరలో - హక్ - అనే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇంతలోనే ఆనంద్ ఎల్ రాయ్ దర్శకత్వంలో నటించే అరుదైన అవకాశం ఒడిసి పట్టుకుంది.

# పూరీ 'స్లమ్ డాగ్'.. రిలీజ్ కు ఇబ్బందులు తప్పవా?




స్టార్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ తెరకెక్కిస్తున్న పాన్ ఇండియా చిత్రం ప్రస్తుతం టాలీవుడ్ లో చర్చనీయాంశంగా మారింది. కోలీవుడ్ స్టార్ యాక్టర్ విజయ్ సేతుపతి హీరోగా నటిస్తున్న ఆ సినిమాలో సంయుక్త మీనన్ హీరోయిన్ గా కనిపించనున్నారు. కీలక పాత్రల్లో టబు, దునియా విజయ్ కుమార్ నటిస్తున్నారు. రీసెంట్ గా ఆ మూవీకి స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్ అనే టైటిల్ ను ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. జనవరిలో విజయ్ సేతుపతి పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ టైటిల్ ను రివీల్ చేస్తూ.. విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై ఆసక్తి పెంచింది. పోస్టర్ లో ఆయన బిచ్చగాడి గెటప్ లో కనిపిస్తూ.. చేతిలో రక్తంతో తడిసిన కత్తి పట్టుకుని పవర్ ఫుల్ లుక్ లో మెప్పించారు. చుట్టూ చెల్లాచెదురుగా పడి ఉన్న డబ్బు కట్టలు కథలోని ఇంటెన్సిటీ సూచిస్తున్నాయి. సినిమాను పూరీ కనెక్ట్స్ బ్యానర్ పై పూరీ జగన్నాథ్ తో కలిసి చార్మీ కౌర్ నిర్మిస్తున్నారు. జేబీ మోషన్ పిక్చర్స్ తరపున జేబీ నారాయణరావు నిర్మాణంలో భాగమయ్యారు. సంగీతాన్ని హర్షవర్ధన్ రామేశ్వర్ అందిస్తున్నారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో చిత్రాన్ని విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏమిటంటే.. షూటింగ్ ను కేవలం ఐదు నెలల్లో పూర్తి చేశారు. అయితే సినిమా విడుదలకు ముందు కొన్ని ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందనే వార్తలు వినిపిస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం పూరీ జగన్నాథ్ దర్శకత్వం వహించిన గత చిత్రం లైగర్ చుట్టూ ఉన్న ఆర్థిక వివాదాలే. ఆ సినిమా వల్ల కొంతమంది డిస్ట్రిబ్యూటర్లకు నష్టాలు వచ్చాయని, వారికి చెల్లించాల్సిన బకాయిలు ఇంకా పెండింగ్ లో ఉన్నాయని టాక్ ఉంది. ఇక తర్వాత వచ్చిన డబుల్ ఇస్మార్ట్ సినిమా సమయంలో, బకాయిల్లో కొంత మొత్తం చెల్లించి, మిగిలిన దాన్ని సినిమా విడుదల తర్వాత చెల్లిస్తానని పూరీ మాటిచ్చారని సమాచారం. అయితే ఆ హామీ పూర్తిగా నిలబెట్టుకోలేదని ఇండస్ట్రీలో ప్రచారం జరుగుతోంది. దీంతో కొందరు పంపిణీదారులు బకాయిలు క్లియర్ అయ్యేవరకు పూరీ జగన్నాథ్ సినిమాలు రిలీజ్ చేయనివ్వకూడదని వారు నిర్ణయించుకున్నారనే టాక్ వినిపిస్తోంది. ఇదే కారణంగా గతంలో విడుదలకు సిద్ధమైన పోకిరి రీ రిలీజ్ నిలిచిపోయిందని సమాచారం.




ఇలాంటి పరిస్థితుల్లో స్లమ్ డాగ్ సినిమా విడుదల సమయంలో ఏం జరుగతుందోన్న ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్ గా మారింది. సినిమా షూటింగ్ పూర్తి అయినప్పటికీ, ఫైనాన్షియల్ క్లియరెన్స్ లేకపోతే రిలీజ్ ఆలస్యమయ్యే అవకాశాలు ఉన్నాయని టాక్. ఏదేమైనా కంటెంట్ పరంగా ఆసక్తి రేకెత్తిస్తున్న ఆ సినిమా,, విడుదల సమయంలో ఆర్థిక సమస్యలను ఎలా అధిగమిస్తుందన్నది చూడాల్సి ఉంది. ప్రేక్షకులు మాత్రం విజయ్ సేతుపతి- పూరీ జగన్నాథ్ కాంబినేషన్ పై మంచి అంచనాలు పెట్టుకున్నారు.




# చీరకట్టుతో చెమటలు పట్టిస్తున్న బేబమ్మ..
# ఇంత సోయగాన్ని ఎలా మిస్ అయ్యాం?

కన్నడ బ్యూటీగా పేరు సొంతం చేసుకున్న కృతి శెట్టి తొలిసారి.. డైరెక్టర్ సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సన దర్శకుడిగా మారి తొలి ప్రయత్నంలో చేసిన 'ఉప్పెన' సినిమాతో తెలుగు ప్రేక్షకులను పలకరించింది. ఈ సినిమాలో బేబమ్మ పాత్రలో నటించి తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది కృతి శెట్టి. మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా, కృతి శెట్టి హీరోయిన్గా వచ్చిన ఈ సినిమా అతి తక్కువ సమయంలోనే 100కోట్ల క్లబ్లో చేరి సంచలనం సృష్టించింది. ఇద్దరికీ ఇది తొలి చిత్రమైనా.. తమ నటనతో ఊహించని పాపులారిటీ సొంతం చేసుకున్నారు. ఈ సినిమా తర్వాత నానితో శ్యామ్ సింగరాయ్, నాగచైతన్యతో బంగార్రాజు వంటి చిత్రాలు చేసి హ్యాట్రిక్ సొంతం చేసుకుంది. ఇండస్ట్రీలోకి వచ్చిన మొదట్లోనే హ్యాట్రిక్ అందుకున్న హీరోయిన్గా కూడా రికార్డు సృష్టించింది కృతి శెట్టి. ఆ తర్వాత పలు సినిమాలలో అవకాశాలు లభించాయి. కానీ వాటిని సద్వినియోగం చేసుకోవడంలో విఫలమయింది. అందులో భాగంగానే వరుస పరాజయాలు తలుపు తట్టడంతో కొంతకాలం ఇండస్ట్రీకి కూడా దూరమైంది ఇప్పుడిప్పుడే మళ్లీ తనను తాను కం బ్యాక్ చేసుకోవాలని చూస్తున్న కృతి శెట్టి.. ఇటు సోషల్ మీడియాలో గ్లామర్ ఫోటోలతో ప్రేక్షకులను అలరిస్తోంది. మొదట్లో పద్ధతిగా కనిపించి, ఆ తర్వాత గ్లామర్ డోస్ పెంచిన ఈమె తన అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈసారి ఏకంగా చీరకట్టుతోనే చూసే ఆడియన్స్ కు చెమటలు పట్టించేసింది కృతి శెట్టి. తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా షేర్ చేసిన ఈ ఫోటోలు చూసి అభిమానులు ఇన్ని రోజులు ఇంత అందాన్ని ఎలా మిస్ అయ్యాం అంటూ కామెంట్లు చేస్తున్నారు. శారీ విషయానికి వస్తే.. ఎంబ్రాయిడరీ నెట్టెడ్ లైట్ ఆరెంజ్ కలర్ తో డిజైన్ చేసిన చీరను కట్టుకొని , అందుకు కాంబినేషన్లో స్లీవ్ లెస్ బ్లౌజ్ ధరించింది. ఫ్రంట్ డీప్ వీ నెక్ తో డిజైన్ చేసిన బ్లౌజ్ లో తన ఎద అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులిచ్చింది. ముఖ్యంగా జుట్టును వదులుగా వదిలేసి సింపుల్ జువెలరీ తో తన మేకోవర్ ను ఫినిష్ చేసింది. ఇందులో నడుము, ఎద అందాలను హైలెట్ చేస్తూ ఫోటోలకు ఫోజులు ఇచ్చిన తీరు, అటు ఫేస్ ఎక్స్ప్రెషన్స్ కి కుర్రకారు ఫిదా అయిపోతున్నారు. పైగా ఈ ఫోటోలకు దేశి గర్ల్ వైబ్స్ అంటూ క్యాప్షన్ కూడా జోడించింది. ముఖ్యంగా ఈమె అందాలను చూసి ఏఐ జనరేటర్ లాగా ఉంది అని కామెంట్లు చేస్తుంటే.. మరికొంతమంది లవ్, ఫైర్, స్మైల్ ఎమోజీలను షేర్ చేస్తున్నారు. ఇంకొంతమంది నువ్వే నా జాన్ అని కామెంట్లు పెడుతున్నారు. ఇలా ఎవరికి వారు తమ ప్రేమను ఒలకబోస్తూ కృతి శెట్టి ఫోటోలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం కృతి శెట్టి షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి. ఈ ముద్దుగుమ్మ సినిమాల విషయానికొస్తే.. ప్రస్తుతం తమిళంలో ఒక సినిమాలో నటిస్తోంది.









# విద్యార్థులకు సమంత విలువైన సలహా!

చదువు పేరుతో పిల్లలపై పాఠశాలలు, కళాశాలల ఒత్తిడి ఎక్కువవుతోందన్నది వాస్తవం. ర్యాంకుల కోసం బట్టి పట్టించే తీరు మారాలని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్నా? అవి అక్కడికే పరిమితమవుతున్నాయి. ఇళ్ల వద్ద తల్లిదండ్రులు కూడా ఒత్తిడి తెస్తున్నారనే ఆరోపణల నేపథ్యంలో? పలు సూచనలు సలహాలు సైతం ప్రభుత్వాలు జారీ చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా నటి సమంత ఈ అంశంపై మాట్లాడింది. జీవితానికి మంచి మార్కులు, గ్రేడులే ముఖ్యం కావని మానవతా విలువలు కూడా అంతే అవసరమన్నారు. చదువుతో పాటు మంచి విలువలు ఉండేలా పిల్లలకు అన్ని రకాల విద్యలు నేర్పించాలన్నారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది. సమయం దొరకడం లేదని ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయోద్దని విద్యార్థులకు సూచించారు. తాను విద్యార్థిగా ఉండి చాలా కాలమైందని.. కానీ ప్రస్తుతం విద్యార్థుల పడుతోన్న బాధలు, ఇబ్బందుల గురించి పత్రికల్లో , సోషల్ మీడియాలో వస్తోన్న వార్తలు చూస్తుంటే గుండె తరుక్కు పోతుందన్నారు. పిల్లలు తీవ్రమైన ఒత్తిడికి గురవుతున్నారనిపిస్తుందన్నారు. తాను స్కూల్ చదువుకుంటోన్న రోజుల్లో అలాంటివి ఏవీ లేవనిస్నేహం, దయ, సానుభూతి, ఇతరుల పట్ల గౌరవం వంటి లక్షణాలే తనకు జీవితంలో ఎంతగానో ఉపయోగపడ్డాయన్నారు. మంచి మనిషిగా ఎలా ఉండాలో పాఠశాల నేర్పిస్తుందన్నారు. అప్పుడు నేర్చుకున్నవే జీవితంలో ఎలా ముందుకు వెళ్లాలో సహకరిస్తాయంది. జీవితంలో ఎలాంటి పరిస్థితులు ఎదరైనా నిలబడే ధైర్యాన్ని కూడా పాఠశాల దశ నుంచే పిల్లలు అలవాటు చేసుకోవాలన్నారు. ఇలాంటి అంశాలతో కూడిన పాఠ్యాంశాలను జోడిస్తే బాగుంటుందన్నారు. 2023 లో దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు పెరిగాయన్నారు. మహారాష్ట్రలో అత్యధికంగా కేసులు నమోదయ్యాయని గుర్తు చేసారు. సమంత సామాజిక కార్యక్రమాల్లో కూడా చురుకుగా ఉంటారన్న సంగతి తెలిసిందే. సొంతంగా చారిటీలను కూడా నిర్వహిస్తున్నారు. అనాథశ్రమాలు, పిల్లలను చదివించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నారు.ప్రస్తుతం సమంత నటిగా సినిమాలు చేయని సంగతి తెలిసిందే. బాలీవుడ్ లో వెబ్ సిరీస్ లకు పని చేస్తోంది. కొత్త సినిమాలకు సంబంధించి అప్ డేట్స్ త్వరలో వచ్చే అవకాశం ఉంది.

EDITOR, Printed, Published and Owned by KOTLAPALLI FOUZIYAPrinted at Mis FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,SREEKANTAPURAM,HINDUPUR,SRI SATYA SAI,ANANTHAUR,ANDHPRADESH-515201.Cell7668886666Printing Press: FOUZIYAPUBLICATIONS,H.NO:5-1-2/14-1,LAKSHMIPURAM,HINDUPUR,SRI SATYASAI,ANAN THAUR, ANDHPRADESH- 515201.RNI Regd No APTEL/26/A0016